Visakha Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com


# విశాఖ సమాచారమ్

P.V.Narayana
☎ : (S) 0891-2515158
74519 19119
NEELAM & SON'S
Ayurvedic & Homoeo
Dondaparthy, Akkayyapalem Main Road,
Opp. R.K.Vegetable Bazar,
Visakhapatnam-530 016
Email: neelamsons1930@gmail.com
THE ART OF LIVING

RNI No.52722/90 సంపుటి : 35 సంచిక : 21 విశాఖపట్నం, 22 అక్టోబరు 2024 మంగళవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## సీఎం చంద్రబాబు సింప్లిసిటీ లెక్కే వేరు

టీడీపీ అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు చాలా సింపుల్ గా ఉంటారనేది తెలిసిన విషయమే. ఇటీవల.. తన కాళ్లకు ఎవరైనా నమస్కారం చేస్తే.. తాను కూడా వాళ్ల కాళ్లకు తిరిగి నమస్కారం చేస్తానని చెప్పి, ఆ ప్రయత్నం కూడా చేసి షాకిచ్చారు. ఇలా వీలైనంత సింపుల్‌గా ఉండే చంద్రబాబు.. మరో సారి తన సింప్లిసిటీని చాటుకున్నారు.



అవును... తాజాగా పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు తన సింప్లిసిటీని మరోసారి చాటుకున్నారు. ఇందులో భాగంగా.. అక్కడ వేదికపై ఆయన కూర్చునేందుకు ఏర్పాటు చేసిన కుర్చీని.. ప్రత్యేకంగా అలంకరించడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు.

తాను కూర్చునే కుర్చీని ప్రత్యేకంగా అలంకరించడంపై స్పందించిన ఆయన... తాను కూర్చునే కుర్చీకి అదనపు హంగులు అవసరం లేదని.. అందరితో సమానంగా ఉండాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆ కుర్చీపై వేసిన తెల్లటి గుడ్డను తీయించేశారు! దీనికి సంబంధించిన వీడియో నెట్టింట హల్ చల్ చేస్తోంది.

ఇక ఈ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ప్రసంగించిన చంద్రబాబు ప్రజల ప్రాణాలు, ఆస్తులను కాపాడేందుకు రాత్రింబవళ్లు కష్టపడుతున్నని అన్నారు. ఈ సందర్భంగా... అహర్నిశలు శ్రమిస్తున్న పోలీసులను మన స్ఫూర్తిగా అభినందిస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో నక్సలిజాన్ని ఉక్కుపాదంతో అణచివేసి.. ఫ్యాక్షనిజం, రౌడీయిజం ఆటకట్టించారని అన్నారు.

ఇదే సమయంలో... సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి ధీటైన పోలీసు వ్యవస్థకు శ్రీకారం చుట్టామని చెప్పిన చంద్రబాబు.. విశాఖలో గ్రేహౌండ్స్ కోసం ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇదే సమయంలో

(మిగతా 2లో)

## సమస్యల పరిష్కారంపై ప్రజల్లో నమ్మకం కలిగించాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రజా సమస్యల పరిష్కార వేదిక దృష్టికి తెచ్చే ఫిర్యాదులకు పరిష్కారం దొరుకుతుందనే భరోసా ప్రజలకు కల్పించాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అధికారులకు సూచించారు. దీన్ని ఒక మొక్కుబడి తంతుగా భావిస్తే ప్రజల్లో నమ్మకం సన్నగిల్లి ఎవరూ ముందుకు రారని పేర్కొన్నారు. భీమిలి ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొని ఆయనే స్వయంగా ప్రజల నుంచి ఫిర్యాదులు తీసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం ఎంపీడీఓ కార్యాలయంలో ప్రతి వారం రెండు, మూడు ఫిర్యాదులకు మించి రాకపోవడాన్ని ఏరకంగా అర్థం చేసుకోవాలని ప్రశ్నించారు. ప్రజల్లో నెలకొన్న నిస్తేజాన్ని తొలగించి, అధికారులకు దిశా నిర్దేశం చేయడానికే ప్రతి సోమవారం ఏదో ఒక మండలంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో స్వయంగా పాల్గొంటున్నానని వివరించారు. కేవలం అధికారుల జోక్యంతో, శాఖల మధ్య సమన్వయంతో అనేక ప్రజా సమస్యలు పరిష్కారమవుతాయని చెప్పారు. అలాంటి సమస్యల విషయంలో అధికారులు బాధ్యతాయుతంగా పని చేయాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేసే దిశగా అడుగులు వేస్తున్నామని, తొందర్లోనే 3 ఉచిత సిలిండర్లు, ఆర్టీసి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, తల్లికి వందనం వంటి పథకాలు అమలు చేస్తామని తెలిపారు. ఉచిత ఇసుక అమలు చేయడానికి రూ. 300 కోట్ల సీనరేజిని ప్రభుత్వం వదులుకుందన్నారు. భీమిలి జెడ్పీటీసీ గాడు వెంకటప్పడు, కూటమి నాయకులు కోరాడ రాజబాబు, కె.రామానాయుడు, డి.ఎ.ఎన్. రాజు, గాడు అప్పలనాయుడు, ఆర్డీఓ కె.సంగీత్

(మిగతా 2లో)

## జగన్ అసెంబ్లీకి రండి.. ఇద్దరం ముచ్చటించుకుందాం



నాతవరం: అసెంబ్లీ సమావేశాలకు జగన్‌ను ఆహ్వానిస్తున్నానని స్పీకర్ అయ్యన్నపాత్రుడు అన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో ఇద్దరం ముచ్చటించుకుందామన్నారు. నాతవరం మండలం పెద్దగొలుగుండపేటలో జరిగిన పల్లెపండుగ పంచాయతీ వారోత్సవాల్లో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

"నర్సీపట్నంకు 100 రోజుల్లో రూ.40 కోట్లు తీసుకువచ్చా. తాండవ గేటు మరమ్మతు పనులు పూర్తి చేయించాం. పంట సీజన్

(మిగతా 2లో)

## హెచ్.పి.సి.ఎల్ ఇంధనం లాయల్టీ పాయింట్ల ద్వారా జీవీఎంసీకి 39.19 లక్షల ఆదాయం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ వాహనాలకు హెచ్.పి.సి.ఎల్ ఇంధనం వినియోగించడం ద్వారా జీవీఎంసీ కి 39.19 లక్షల రూపాయలు లాయల్టీ పాయింట్ల ద్వారా ఆదాయం లభించిందని జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ పేర్కొన్నారు.



సోమవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో హెచ్.పి.సి.ఎల్ లాయల్టీ పాయింట్ల ద్వారా జీవీఎంసీ కి చేకూరిన 39.19 లక్షల చెక్కును హెచ్.పి.సి.ఎల్ రీజనల్ మేనేజర్ బి.రవికాంత్ నుండి కమిషనర్ స్వీకరించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ మెకానికల్ విభాగం ద్వారా జీవీఎంసీ కి చెందిన అన్ని వాహనాలకు హెచ్.పి.సి.ఎల్

(మిగతా 2లో)

## విమానాలకు బెదిరింపులు పంపితే జీవిత ఖైదే

విమానయాన భద్రతే ప్రభుత్వానికి అత్యున్నత ప్రాధాన్యమని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు తెలిపారు. బెదిరింపులకు పాల్పడేవారిని నోఫ్లై జాబితాలో చేర్చేలా చట్టాలను సవరిస్తున్నామని పేర్కొన్నారు. ఆయన నేడు విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఇప్పటి వరకు వచ్చిన బెదిరింపులు మొత్తం బూటకమని తేలిందన్నారు. పౌర విమానయాన శాఖకు కఠినమైన ప్రొటోకాల్ ఉందని.. దానినే తమ శాఖ, విమానయాన సంస్థలు అనుసరిస్తోందని వివరించారు. ఇలాంటి బెదిరింపులు వచ్చిన సమయంలో పరిస్థితి చాలా సున్నితంగా ఉంటుందన్నారు. అంతర్జాతీయ విధివిధానాలను మనం అనుసరించాలని ఆయన వ్యాఖ్యానించారు. బెదిరింపు కాల్స్, సోషల్ మీడియా పోస్టులకు పాల్పడేవారికి జీవిత ఖైదు విధించేలా చట్టపరమైన మార్పులు తెచ్చేందుకు యత్నిస్తున్నామన్నారు. విమానంలో



బోర్డింగ్ అయ్యాక బెదిరింపులకు పాల్పడేవారికి ఇటువంటి శిక్ష విధించేలా ఇప్పటికే చట్టంలో సెక్షన్లు ఉన్నాయి. కానీ, ఇతర ప్రాంతాల్లో ఉంటూ బెదిరింపులకు పాల్పడేవారికి కూడా వీటిని వర్తింపజేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. దీనిలో ఉగ్రకోణంపై స్పందించేందుకు కేంద్ర మంత్రి నిరాకరించారు.

అక్టోబర్ 14 నుంచి పలు విమానాలకు దాదాపు 100 బెదిరింపులు వచ్చాయి. ఈ అంశంపై పలు వర్గాలతో సమావేశాలు నిర్వహించినట్లు రామ్మోహన్ నాయుడు తెలిపారు. విమానయాన భద్రతా నిబంధనల సవరణ అంశాన్ని కూడా పరిశీలిస్తున్నామని చెప్పారు. 1982 సేఫ్టీ ఆఫ్ సివిల్ ఏవియేషన్ చట్టాన్ని సవరించే అంశంపై వివిధ శాఖలతో కూడా చర్చిస్తున్నట్లు వివరించారు. "గత వారం పలు విమానాలకు బెదిరింపులు రావడంతో వేరే మార్గాలకు మళ్లించాము. ప్రతి దానిని ప్రత్యేకంగా విశ్లేషించి వేగంగా, సమర్థవంతంగా చర్యలు తీసుకొన్నాం. అవి తప్పుడు బెదిరింపులైనా.. భద్రత, సురక్షిత విషయంలో రాజీ పడటం లేదు. ప్రయాణికుల ప్రాణాలే మాకు ముఖ్యం. అదే సమయంలో ఒక్క విమానాన్నైనా దారి మళ్లించాలనో, జాప్యం చేయాలనో మేము అనుకోవడం లేదు. హోంశాఖ, ఇతర ఏజెన్సీలతో కలిసి వీటిపై దర్యాప్తును వేగవంతం చేస్తున్నాం. రానున్న రోజుల్లో మెరుగైన పరిస్థితిని చూస్తాం" అని కేంద్ర మంత్రి చెప్పారు.

శనివారం ఒక్కరోజే 30కి పైగా విమానాలకు

(మిగతా 2లో)

## అతిసార బాధితులకు అండగా ఉంటాం

**విజయనగరం:** గుర్ల డయేరియా బాధుతులను ఉపముఖ్యమంత్రి, రాష్ట్ర పంచాయితీరాజ్, అటవీ, పర్యావరణ శాఖామంత్రి పవన్ కల్యాణ్ పరామర్శించారు. వైద్య చికిత్సపై ఆరా తీశారు. ఆయన సోమవారం గుర్ల, నెల్లిమర్ల మండలాల్లో పర్యటించారు.

రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై వ్యవహారాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌తో కలిసి పవన్ కల్యాణ్ ముందుగా నెల్లిమర్ల మండలంలోని చంపావతి నది ఒడ్డున ఉన్న కొండపాలెం త్రాగునీటి పథకాన్ని సందర్శించారు. ఇన్‌ఫిల్ట్రేషన్ బావులు, పైప్‌లైన్లు, నదీజలాలును, పథకానికి సంబంధించిన మ్యాప్‌లను పరిశీలించారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఈఎన్‌సి పి.సంజీవరెడ్డి, సిఈ హరేరామ్‌నాయక్, ఎస్‌ఈ ఉమాశంకర్ పథకం పనితీరును వివరించారు.



గుర్ల ప్రాథమిక చికిత్సాకేంద్రాన్ని డిప్యుటీ సిఎం పవన్ కల్యాణ్ సందర్శించారు. ఆసుపత్రిలో డయేరియాకు చికిత్స పొందుతున్న ఆరుగురు బాధితులను పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితి, వైద్య చికిత్సపై ఆరా తీశారు. ఆందోళన చెందవద్దని, మెరుగైన చికిత్సను అందిస్తామని వారికి హామీ ఇచ్చారు. వారికి అందిస్తున్న వైద్య చికిత్స గురించి వైద్యారోగ్యశాఖ జెడి మల్లేశ్వరి, ఎడి సుబ్రమణ్యేశ్వరి, డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ భాస్కర్రావు వివరించారు.

గుర్ల గ్రామాన్ని డిప్యుటీ సిఎం సందర్శించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికవద్ద బాధిత కుటుంబాలతో భేటీ

(మిగతా 2లో)

## తిరుమలలో హెలికాప్టర్ చక్కర్లు.. ఎలా వచ్చింది?



తిరుమలలో హెలికాప్టర్ చక్కర్లు కొట్టడం సంచలనంగా మారింది. వాస్తవానికి తిరుమలో డ్రోన్లు, హెలికాప్టర్లు ఎగరవేయవద్దని రూల్ ఉన్న సంగతి తెలిసిందే. అందుకే తిరుపతిలో నో ఫ్లై జోన్‌ను పోలీసులు ప్రకటించారు. ఈ నిబంధన ఉన్నా ఆకాశంలో హెలికాప్టర్ చక్కర్లు కొట్టింది. హెలికాప్టర్ చక్కర్లు కొట్టడంపై భక్తుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆగమశాస్త్రానికి విరుద్ధమని భక్తులు మండిపాడున్నారు. దీంతో టీటీడీ ఆ హెలికాప్టర్ ఎలా వచ్చిందనే దానిపై ఆరా తీస్తున్నారు.

ఈ విషయంపై ఏవీయేషన్ అధికారులకు టీటీడీ సమాచారం అందించారు. ఆగమశాస్త్రానికి విరుద్ధంపై వారు అధికారులతో చర్చిస్తున్నారు. ఇటీవలే తిరుపతి లడ్డూలలో జంతు కొవ్వు ఉందనే ఆరోపణల వచ్చిన సంగతి తెలిసిందే. ఈ ఆరోపణలో నిజం లేదని ట్రస్ట్ తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) తోసిపుచ్చింది. తిరుపతి లడ్డూ, ఎంతో గౌరవప్రదమైన ప్రసాదంగా భక్తులు భావిస్తారు. లక్షలాది మంది యాత్రికులకు చాలా కాలంగా స్వచ్ఛత, భక్తికి చిహ్నంగా లడ్డూ ఉంది. అయితే ఇటీవల వచ్చిన వాదనలు తిరుమల ఆలయంలో అమలులో ఉన్న నాణ్యత నియంత్రణ చర్యలపై భక్తుల్లో సందేహాలకు దారితీశాయి.

## మళ్లీ మళ్లీ ఫిర్యాదులు రాకుండా తగిన పరిష్కారం చూపాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మళ్లీ మళ్లీ ఫిర్యాదులు రాకుండా ప్రజలు సమర్పించే వినతులకు నాణ్యమైన రీతిలో పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అధికారులన ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ మీటింగు హాలులో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో ప్రజల నుంచి ఆయన వినతులు స్వీకరించారు. ముందుగా గత వారం ప్రజలు సమర్పించిన వినతులపై అధికారులు తీసుకున్న చర్యలపై సమీక్షించారు. నిర్ణీత కాలంలో ఫిర్యాదులను పరిష్కరించాలని, మళ్లీమళ్లీ రాకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. అవసరమైతే జిల్లాస్థాయి అధికారులు ఫిర్యాదుదారులతో మాట్లాడాలని, పూర్వాపరాలు తెలుసుకొని సంతృప్తికర స్థాయిలో పరిష్కారం తీసుకోవాలని చెప్పారు.

**వివిధ సమస్యలపై పీజీఆర్ఎస్ కు 230 వినతులు**

సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కు ప్రజల నుంచి వివిధ సమస్యలపై 230 వినతులు అందాయి. వాటిలో రెవెన్యూ విభాగానికి చెందినవి 84, జీవీఎంసీకి చెందినవి 65, పోలీసు శాఖకు సంబంధించి 12, ఇతర శాఖలకు సంబంధించి 69 ఉన్నాయి. జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్, ఆర్డీవో పి. శ్రీలేఖ, జీవీఎంసీ ఏడీసీ వర్మ, ఇతర విభాగాల ఉన్నతాధికారులు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో దివ్యాంగులు పాల్గొని వాళ్లవాళ్ల సమస్యలను కలెక్టర్‌కు తెలియజేశారు. అలాగే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డేవిడ్ రాజు, మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మల్లీశ్వరి, జిల్లా అధ్యక్షుడు అక్కిరెడ్డి అప్పారావు, జాతీయ కోర్ కమిటీసభ్యులు మారేడుపూడి రమేష్ బాబు, రఘునాథ్ పండా, జిల్లా ఉపాధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, ఉత్తరాంధ్ర సీనియర్ నాయకులు శ్రీను తదితరులు పాల్గొన్నారు. జోన్ కమిటీ నాయకులు కూడా పాల్గొనడం జరిగింది.

(మొదటి పేజీ తరువాయిలు)

## సీఎం చంద్రబాబు సింప్లిసిటీ లెక్కే వేరు

అధికారంలోకి వచ్చిన 125 రోజుల్లోనే పెండింగ్ లో ఉన్న అన్ని బిల్లులనూ చెల్లించినట్లు చెప్పారు.

ఈ సందర్భంగా.. తప్పు చేసిన వ్యక్తిని వెంటనే పట్టుకునే వ్యవస్థ అవసరమని చెప్పిన బాబు.. రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడేవారిని కఠినంగా శిక్షించాలని.. ఈ విషయంలో పోలీసు వ్యవస్థ అప్రమత్తంగా ఉండాలని సుచించారు.

## సమస్యల పరిష్కారంపై ప్రజల్లో నమ్మకం కలిగించాలి

మాధుర్, భీమిలి జెడ్.సి. పి.ప్రేమ ప్రసన్నవాణి, ఎమ్మార్వో రామారావు, ఎంపీడీఓ హనుమంతరావు, ఈఓ ఆర్డీ రమేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## జగన్ అసెంబ్లీకి రండి.. ఇద్దరం ముచ్చటించుకుందాం

ప్రారంభమైన వెంటనే కొత్త గేట్లు ఏర్పాటు జరిగింది. పోలవరంపై తాండవ లిఫ్ట్ ఇరిగేషన్‌కు సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. తాండవ లిఫ్ట్ ఇరిగేషన్ అంచనా వ్యయం రూ. 2,900 కోట్లు. ఈ ఇరిగేషన్ పూర్తి చేసి ప్రజల రుణం తీర్చుకుంటా.

నర్సీపట్నంలో ఇసుక అక్రమ నిల్వలు పట్టుకున్నాం. ఇసుక అక్రమ నిల్వలకు మాజీ ఎమ్మెల్యే బినామీ కారణం. ఇసుక అక్రమ నిల్వలకు రూ. 18 కోట్ల జరిమానా పడింది. గుమ్మడిగొండ, అల్లిపూడిలో ఇసుక తవ్వకాల్లో దోపిడీ జరిగింది'' అని అయ్యన్న పేర్కొన్నారు. అనంతరం నాతవరం మండలంలో రూ.1.4 కోట్లతో రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు.

## హెచ్.పి.సి.ఎల్ ఇంధనం లాయల్టీ పాయింట్ల ద్వారా జీవీఎంసీకి 39.19 లక్షల ఆదాయం

ఇంధనం వినియోగించడం ద్వారా 39.19 లక్షల రూపాయలు జీవీఎంసీ కి ఆదాయం లభించిందని, విశాఖ నగరంలోనే హెచ్పిసిఎల్ ఇంధనం సరఫరా చేయు పరిశ్రమలు, సంస్థలలో జీవీఎంసీ ప్రథమ స్థానంలో ఉండటమే కాకుండా 3 సంవత్సరముల కాలానికి గానూ అత్యధిక లాయల్టీ పాయింట్లను జీవీఎంసీ పొందడం ద్వారా ఈ ఆదాయం జీవీఎంసీ కి చేకూరిందన్నారు. ఈ చెక్కును అందించిన హెచ్.పి.సి.ఎల్ ప్రతినిధులకు ధన్యవాదాలు కమిషనర్ తెలిపారు. ఈ ఆదాయం లబ్ధిలో సృజనాత్మకంగా విధులు నిర్వహించిన జీవీఎంసీ మెకానికల్ విభాగం ఇంజనీర్లను కమిషనర్ అభినందించారు.

ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ప్రధాన ఇంజనీరు పి.శివ ప్రసాద్ రాజు, పర్యవేక్షక ఇంజనీర్ జి.గోవిందరావు, కార్యనిర్వాహక ఇంజనీర్ కె.దిలీప్, హెచ్.పి.సి.ల్ సేల్స్ ఆఫీసర్ కె.శ్యాంసుందర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## విమానాలకు బెదిరింపులు పంపితే జీవిత ఖైదే

బాంబు బెదిరింపులు రాగా.. ఆదివారం సైతం 24 విమానాలకు వచ్చాయి. ఇండిగో, విస్తారా, ఎయిరిండియా, ఆకాశ ఎయిర్‌తోపాటు పలు అంతర్జాతీయ సర్వీసు విమానాలు కూడా ఈ జాబితాలో ఉన్నట్లు అధికారులు తెలిపారు. వీటిలో ఇండిగో, విస్తారా, ఎయిరిండియాకు చెందిన విమానాలు ఆరు చొప్పున ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ బెదిరింపుల గురించి సంబంధిత అధికారులకు తెలియజేశామని, వారి ఆదేశాల మేరకు భద్రతా విధానాలను పాటిస్తున్నామని విమానయాన సంస్థల ప్రతినిధులు వెల్లడించారు. ఈ వారంలో 90కిపైగా విమానాలకు బాంబు బెదిరింపులు రాగా, అవన్నీ నకిలీవేనని అధికారులు తేల్చారు.

## అతిసార బాధితులకు అండగా ఉంటాం

అయ్యారు. మృతుల కుటుంబాలతో మాట్లాడి వారిని ఓదార్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రితో చర్చించి, ప్రభుత్వపరంగా ఆ కుటుంబాలను ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. మృతుల కుటుంబాల్లో పిల్లలు ఉంటే, వారి విద్యాభ్యాస బాధ్యతలను తీసుకుంటామని హామీ ఇచ్చారు. అతిసారం ప్రబలడం పట్ల విచారాన్ని వ్యక్తం చేశారు. డయేరియాను అరికట్టడానికి అన్ని రకాల చర్యలనూ తీసుకుంటున్నామని, ఆందోళన చెందవద్దని చెప్పారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చుట్టుప్రక్కల గ్రామాల్లో కూడా చర్యలు తీసుకుంటామని చెప్పారు. నీటి కాలుష్య నివారణకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని అన్నారు. జలజీవన్ మిషన్ ద్వారా రక్షిత త్రాగునీటిని ప్రతీ ఇంటికీ అందేటట్టు చేస్తామని పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారు.

ఈ పర్యటనలో ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు, చీపురుపల్లి ఎంఎల్‌ఏ కిమిడి కళా వెంటకరావు, నెల్లిమర్ల ఎంఎల్ఏ లోకం నాగమాధవి, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండి గంధం చంద్రుడు, పలువురు నాయకులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పీఎం జీవన్ జ్యోతి, సురక్ష భీమా యోజన ఆవశ్యకతను తెలపాలి

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన, ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన పథకాల ఆవశ్యకతను, ప్రయోజనాలను ప్రజలకు వివరించాలని, వాటిల్లో అధిక మంది చేరేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పీజీఆర్ఎస్ లో భాగంగా వీటిపై మాట్లాడిన కలెక్టర్ 15, అక్టోబర్ 2024 నుంచి 15, జనవరి 2025 వరకు ప్రత్యేక క్యాంపెయిన్ జరుగుతుందని పేర్కొన్నారు. దీనిలో భాగంగా గ్రామ పంచాయతీల పరిధిలోని 18 ఏళ్ల వయసు నిండిన కార్మికులు, యువత, మహిళలు, స్వయం ఉపాధి పొందే కార్మికులను చేర్చాలని అధికారులను ఆదేశించారు. 18-50 ఏళ్ల లోపు వయసు కలిగిన వారు రూ.436 ప్రీమియం చెల్లించటం ద్వారా జీవన్ జ్యోతి భీమా యోజనలో, 18-70 ఏళ్ల వయసు కలిగిన వారు సురక్ష భీమా యోజనలో చేరవచ్చని సూచించారు. వీటిపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని, సంబంధిత విభాగాల అధికారులు భాగస్వామ్యం కావాలని కలెక్టర్ ఆదేశించారు.

# 25న కలెక్టరేట్లో జిల్లా అభివృద్ధిపై ఇన్ ఛార్జి మంత్రి సమీక్ష



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఈ నెల 25వ తేదీన జిల్లా ఇన్ ఛార్జి మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి జిల్లా అభివృద్ధిపై సమీక్ష నిర్వహిస్తారని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తెలిపారు. ఇన్ ఛార్జి మంత్రి హెూదాలో తొలిసారిగా జిల్లాకు విచ్చేస్తున్న ఆయన కలెక్టరేట్ మీటింగు హాలులో ఆ రోజు మధ్యాహ్నం జిల్లా అధికారులతో భేటీ అవుతారని చెప్పారు. జిల్లాలో చేపట్టిన అభివృద్ధి ప్రాజెక్టులు, అమలవుతున్న సంక్షేమ పథకాలు, పరిపాలనా పరమైన అంశాలపై చర్చిస్తారని అన్నారు. అన్ని విభాగాల హెచ్.ఓ.డి.లు సంబంధిత శాఖల్లో చేపట్టిన పనులపై, సాధించిన విజయాలపై పూర్తిస్థాయి నివేదికలతో హాజరు కావాలని సోమవారం కలెక్టరేట్ మీటింగు హాలులో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అన్ని విభాగాల సమన్వయంతో పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని జిల్లా రెవెన్యూ అధికారికి సూచించారు.

**అదే రోజు ఉదయం భీమిలి నియోజకవర్గ స్థాయి అభివృద్ధి సమీక్ష**

25వ తేదీ ఉదయం ఆనందపురం మండల పరిధిలోని సి.కన్వెన్షన్ హాలులో భీమిలి నియోజకవర్గ స్థాయి అభివృద్ధి సమీక్ష జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తెలిపారు. వివిధ విభాగాల ఆధ్వర్యం లో నియోజకర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ అంశాలపై సమీక్ష ఉంటుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే, ఆర్డీవో సమక్షంలో సమీక్ష జరుగుతుందని, ఆయా శాఖల అధికారులు పూర్తి వివరాలతో కూడిన నివేదికలతో హాజరు కావాలని సూచించారు.

# ఏయూను సందర్శించిన జిఎంఆర్ ఫౌండేషన్ డైరెక్టర్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ డైరెక్టర్ స్మిత రాజు సందర్శించారు. ఏయూ వీసీ ఆచార్య జి.శశిభూషణ రావుతో సోమవారం ఉదయం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా యువతకు నైపుణ్యాలను పెంపొందిస్తూ మెరుగైన ఉపాధి అవకాశాలను కల్పించే కోర్సుల రూపకల్పన దిశగా చర్చించారు. డ్యూయల్ డిగ్రీ విధానాన్ని ఏయూలో అమలు చేస్తున్నామని, దీని ప్రాధాన్యత, యువతకు లాభదాయకంగా నిలచే విధానం తదితర అంశాలను వీసీ శశిభూషణ రావు వివరించారు. దేశంలో మేధో వలసలు తగ్గించడానికి డ్యూయల్ డిగ్రీ ఎంతగానో ఉపయుక్తంగా నిలుస్తుందన్నారు. ఏయూలో ఏర్పాటవుతున్న డ్రగ్ టెస్టింగ్, ఫుడ్ టెస్టింగ్ లాబ్‌ల పనితీరు, విద్యార్థులను వీటిలో భాగస్వాములను చేస్తూ పరిశ్రమలతో అనుసంధానించే విధంగా కృషిచేస్తున్న విధానాన్ని వివరించారు. విద్యార్థుల్లో మల్టీ డిసిప్లీనరీ స్కిల్స్‌ను అభివృద్ధి చేయడానికి చేపడుతున్న చర్యలను తెలియజేశారు.

ఏవియేషన్ రంగానికి ఉపయుక్తంగా నిలచే కోర్సులకు సంబంధించిన అనేక వివరాలను విస్తృతంగా వివరించారు. ఏయూలో విద్యార్థులకు మెరుగైన ప్లేస్‌మెంట్ లభిస్తున్న విధానం తెలిపారు. నూతన కోర్సుల రూపకల్పనకు దిశానిర్దేశం చేశారు. ఏయూలో ఏర్పాటు చేసిన ఆ హబ్, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్, మైటీ సిఓఈలను స్మిత సందర్శించారు. ప్రస్తుతం ఉన్న కోర్సులకు భిన్నంగా మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించే కోర్సులను రూపకల్పన చేయడంలో ఏయూ సహకారం అందించాలని స్మిత రాజు కోరారు. వర్సిటీ పరంగా సంపూర్ణ సహకారం అందిస్తామని వీసీ తెలిపారు.

అనంతరం వర్సిటీ తరపున స్మిత రాజును సత్కరించారు.

కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య ఎన్.కిషోర్ బాబు, ఆ హబ్ సిఈఓ రవి ఈశ్వరపు, పూజ విద్యశంకర్ ప్లేస్‌మెంట్ అదికారులు డాక్టర్ చల్ల నరసింహం, వి.ఆర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బాల కార్మికులను గుర్తించేందుకు ప్రత్యేక డ్రైవ్

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో బాల కార్మికులను గుర్తించేందుకు నెల రోజుల పాటు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని టాస్క్ ఫోర్స్ కమిటీ సభ్యులను, కార్మికశాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. ఎన్.సి.పి.సి.ఆర్.(నేషనల్ కమిషన్ ఫర్ ప్రొటక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్) మార్గదర్శకాలకు అనుగుణంగా కార్యాచరణ రూపొందించుకొని బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేయాలని సూచించారు. కలెక్టరేట్ మీటింగు హాలులో సోమవారం జరిగిన పీజీఆర్ఎస్ లో ఆయన మాట్లాడారు. కార్మిక శాఖకు అన్ని విభాగాల అధికారులు పూర్తి తోడ్పాటు అందించాలని, బాల కార్మికులను గుర్తించే విషయంలో సహాయ సహకారాలు అందించాలని సూచించారు.

నెల రోజుల పాటు జిల్లా పరిధిలోని అన్ని కంపెనీలు, ప్రయివేటు వ్యాపార సంస్థలు, దుకాణాలు, ఫ్యాక్టరీలు, ఇతర పరిశ్రమలను తనిఖీ చేయాలని, అక్కడ పని చేసేవారి వివరాలను సేకరించాలని చెప్పారు. ఎన్.సి.పి.సి.ఆర్. మార్గ దర్శకాలకు అనుగుణంగా 14 ఏళ్ల లోపు వాళ్లు ఎక్కడా కూడా పని చేయడానికి వీలు లేదని, సంస్కరణల తర్వాత 15 నుంచి 18 ఏళ్ల వరకు వయసు కలిగిన యువత నిర్దేశించిన సంస్థల్లో పని చేయొచ్చన్నారు. దీన్ని పరిగణనలోకి తీసుకొని డ్రైవ్ చేపట్టాలని స్పష్టం చేశారు. 15 నుంచి 18 ఏళ్ల వయసు కలిగిన వారు ప్రమాదం లేని కంపెనీల్లో మాత్రమే పని చేయాలని, ప్రమాదకర కంపెనీల్లో పని చేయడానికి వీలులేదని పేర్కొన్నారు. నిబంధనలు అతిక్రమించి కార్యకలాపాలు సాగించే కంపెనీలపై దృష్టి సారించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు.

జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్, కార్మిక శాఖ ఉప కమిషనర్ సునీత, డీఈవో చంద్రకళ, బీసీ వెల్ఫేర్ అధికారిణి శ్రీదేవి, డీఎం & హెచ్వో జగదీశ్వరరావు, ఐసీడీఎస్, పోలీసు తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జివిఎంసి "ప్రజా సమస్యల పరిష్కార వేదిక " లో 77 వినతులు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక'' (%ూ+=ూ%) కు 77 వినతులు వచ్చాయని జివిఎంసి కమీషనరు డా.పి.సంపంత్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం జివిఎంసి ప్రధాన కార్యాలయం లోని పాత సమావేశ మందిరం లో అధికారులతో కలసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక'' కార్యక్రమానికి జివిఎంసికి సంబంధించి 77 అర్జీలు/ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. అందులో ముఖ్యంగా 1వ జోన్ కు 02, 2వ జోన్ కు 08, 3వ జోన్ కు 14, 4వ జోన్ కు 05, 5వ జోన్ కు 16, 6వ జోనుకు 05, 7వ జోన్ కు 01, 8వ జోన్ కు 09, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 17 ఫిర్యాదులు అందాయని తెలిపారు. అలాగే జివిఎంసి అడ్మినిస్ట్రేషన్ %డ% అకౌంట్సు విభాగమునకు 06, రెవెన్యూ విభాగమునకు 08, ప్రజారోగ్య విభాగమునకు 08, పట్టణ ప్రణాళిక విభాగమునకు 35, ఇంజనీరింగు విభాగమునకు 16, యు.సి.డి విభాగానికి 04 కలిపి మొత్తంగా 77 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు.

అనంతరం జీవీఎంసీ కమిషనరు మాట్లాడుతూ ఈ ఫిర్యాదులకు సంబంధించిన విభాగాధిపతులు ప్రజలు పెట్టుకున్న అర్జీలను/ఫిర్యాదులను నిర్ణీత సమయం లో పరిష్కరించాలని వచ్చిన అర్జీలపై అధికారులు వెంటనే స్పందించి కార్యాచరణ చేపట్టాలని జివిఎంసి అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు డి.వి.రమణమూర్తి, ఆర్.సోమన్నారాయణ, ప్రధాన ఇంజనీర్ పి.శివప్రసాద రాజు, ప్రధాన వైద్యాధికారి డా.నరేష్ కుమార్, డిసి(రెవెన్యూ) శ్రీనివాసరావు, డిడిహెచ్ ఎం.దామోదరరావు, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సి.వాసుదేవరెడ్డి, ఎఫ్.ఎ%డ%ఎ.ఓ మల్లికాంబ, పర్యవేక్షక ఇంజనీర్లు గోవిందరావు, శాంసన్ రాజు, రామమోహనరావు, సంపత్ కుమార్, డిపిఓ లు చంద్రిక, ఎం.వి.డి ఫణిరామ్, యుసిడి పి.ఓ డి.లక్ష్మి, సిటీ వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ ఎన్.కిషోర్, స్పోర్ట్స్ డైరెక్టర్ రాజు, బయోలజిస్ట్ సాంబమూర్తి, ఆర్.ఎఫ్.ఒ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

**పంచాంగం**

మంగళవారం 22 -10-2024
క్రోధి నామ సంవత్సరము
దక్షిణాయణం,శరదృతువు
ఆశ్వయుజ మాసం

| | |
|---|---|
| తిథి | : బ. చవితి ఉ. 08.56 |
| నక్షత్రం | : రోహిణి ఉ. 12.12 |
| వర్జ్యం | : సా. 05.38 ల 07.11 |



అనకాపల్లి జిల్లా ఎస్పీగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన అనంతరం తుహిన్ సిన్హా జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. అనకాపల్లి, (విశాఖ సమాచారమ్)

## పోలీసు అమరవీరులకు జిల్లా కలెక్టర్ నివాళి



**విశాఖపట్టణం, (విశాఖ సమాచారమ్):** పోలీసు అమరవీరులకు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఘన నివాళులర్పించారు. సోమవారం పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా ఆర్కే బీచ్ లోని పోలీసు అమరవీరుల స్థూపం వద్ద పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చీతో కలిసి కార్యక్రమంలో భాగస్వామ్యమయ్యారు. స్థూపం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. వందనం సమర్పిస్తూ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు.

## ఈనెల 28న విజయవాడలో అగ్రిగోల్డ్ బాధితుల సదస్సు జయప్రదం చేయండి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అగ్రిగోల్డ్ సంస్థలో పెట్టుబడులు పెట్టి మోసపోయిన బాధితులు కు 10 సంవత్సరాలు గా ప్రభుత్వాలు మారినా వారిచ్చిన వాగ్దానాలు అమలు జరపక బాధితులకు న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనకాపల్లి సిపిఐ కోడిగంటి గోవిందరావు భవన్లో అగ్రిగోల్డ్ బాధితుల సమావేశం సంఘం అధ్యక్షులు కరణం మాణిక్యాలరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో అనకాపల్లి జిల్లా నాయకులు కోన లక్ష్మణ,గౌరవ అధ్యక్షులు భద్రం మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినా వారిచ్చిన వాగ్దానాలు అమలు చేయకపోవడంతో బాధితులు బలవన్మరణాలకు పాల్పడుతున్నారని అగ్రిగోల్డ్ సంస్థ విలువైన ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని వాటిని అమ్మడం ద్వారా వచ్చిన సొమ్మును బాధితుల డిపాజిట్లు తిరిగి చెల్లించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం తమ అధికారంలోకి వస్తే అగ్రిగోల్డ్ బాధితులు అందరికీ న్యాయం చేస్తామని నమ్మబలికి అర కొర చెల్లింపులు చెల్లించి బాధితులని మోసం చేసిందని విమర్శించారు. సంఘం అధ్యక్షులు కరణం మాణిక్యాలరావు కార్యదర్శి గోపాల రమణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా బాధితులకు డిపాజిట్లు చెల్లించి ఆత్మహత్యలు నివారించడం ద్వారాసత్వర న్యాయం జరిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వానికి మరొకసారి ఈనెల 28న విజయవాడలో జరిగే విజ్ఞాపన సదస్సు ద్వారా తెలియజేసేందుకు అగ్రిగోల్డ్ బాధితులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. అలాగే ఆత్మహత్యలు చేసుకునిచనిపోయిన బాధితులకు ఎక్స్గ్రేషియా చెల్లించాలని వారు కోరారు . ఈ సమావేశంలో జెర్రిపోతుల దుర్గారావు, పోలమరిశెట్టి శేషు, మెల్లేటి గోపాల రమణ, కోన లక్ష్మణ, వై .సూరిబాబు, ఎం .చిన అప్పారావు, ఎస్ .అప్పారావు, మత్తుర్తి సూరిబాబు,జి. వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

విశాఖ సమాచారమ్
ప్రతులకు, ప్రకటనలకు
సెల్: 9393949345,
8247526179

# విశాఖ సమాచారమ్

మంగళవారం 22-10-2024


## ఒక్క కండువా - ఎన్ని ఉపయోగాలో!

ఎడమ వైపు వేసుకుంటే భార్య జీవించి ఉంది అని అర్థం

కుడివైపు వేసుకుంటే భార్య చనిపోయింది అని అర్థం

రెండువైపులా వేసుకుంటే గౌరవ సూచకం.

నెత్తిమీద వేసుకుంటే దివాలా తీసినట్టు , లేదా విచారంగా ఉన్నట్టు.

తలకు చుట్టుకుంటే పాగా వేసేసినట్టు.

ముఖం చుట్టూ కట్టుకుంటే ఎండలో గానీ చలిలో గానీ రక్షణ కల్పించుకున్నట్టు.

నడుముకు చుట్టుకుంటే వీరత్వం ప్రదర్శిస్తున్నట్టు.

తలకు చుట్టుకుని చెవులను కవర్ చేసి గడ్డం దగ్గర ముడి వేస్తే చలి బారినుండి రక్షించుకున్నట్టు.

తలకు చుట్టుకుని వెంక ముడి వేసి అంచులు వేలాడదీస్తే దుమ్మునుంది రక్షణ కల్పించుకున్నట్టు.

తల ముక్కులను రెండూ కవర్ చేస్తే మీ ముఖం ఎవరూ గురుతు పట్టకూడదు అని భావిస్తున్నట్టు.

ముక్కును మాత్రం కవర్ చేస్తే చాలా అపరిశు భ్రమిన వాతావరణం లో మీరు ఉన్నట్టు.

కూర్చుని కండువా ఎడమ భుజం మీద వేసుకుని రెండు చేతులతో అంచులు పట్టి ఉంటె ఆశీస్సులు కోరుతూ అక్షంతలు అర్ధిస్తున్నట్టు.

కూడా బ్యాగ్ లేకపోతే ఏదైనా వస్తువు మూటకట్టుకోడానికి ఉపయోగపడుతుంది.-!!


**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

(1) టెండరు ప్రకటన నెం. eT-HQ-WAT-22-2024, తేదీ. 14.10.2024

**పని పేరు:** అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీరు/ఎస్టేట్ / వాల్తేరు వారి పరిధిలో (1) సీనియర్ సెక్షన్ ఇంజనీరు/W/సౌత్/వాల్తేరు సెక్షన్ నందలి ECORSA స్టేడియం ప్రక్కన వాకర్స్ పార్కు నందు స్కౌట్స్ మరియు గైడ్స్ క్యాంపులు మరియు ఈవెంట్స్ కొరకు టెంట్స్ పిచ్చింగ్‌నకు వేదికలు (ప్లాట్ ఫామ్స్) నిర్మించుట మరియు (2) సీనియర్ సెక్షన్ ఇంజనీరు/W/వెస్ట్/వాల్తేరు సెక్షన్ నందు RMS బిల్డింగ్ విశాఖపట్నం (పోస్టల్ డిపార్టుమెంట్) నందు మిసిలేనియస్ రినోవేషన్ పని.

**పని విలువ సుమారు:** ₹ 24,81,493.26 బయానా: ₹ 49,600/-.

(2) టెండరు ప్రకటన నెం. eT-HQ-WAT-23-2024, తేదీ. 14.10.2024

**పని పేరు:** అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీరు/ఎస్టేట్/వాల్తేరు వారి పరిధిలో సీనియర్ సెక్షన్ ఇంజనీరు/W/హెడ్ క్వార్టర్/వాల్తేరు సెక్షన్ నందలి డివిజనల్ రైల్వే మేనేజర్ ఆఫీసు కాంప్లెక్స్ ఫస్ట్ ఫ్లోర్‌లోని ఇంజనీరింగ్ డిపార్టుమెంట్ క్యారిడార్స్ మరియు ఇంజనీరింగ్ కాన్ఫరెన్స్ హాల్ మెరుగుపరచుట మరియు రినోవేషన్ పని.

**పని విలువ సుమారు:** ₹ 21,20,044.44 బయానా: ₹ 42,400/-.

పని పూర్తి చేయు కాలం: 02 (రెండు) నెలలు (వ.నెం. 1 కొరకు) & 08 (ఎనిమిది) నెలలు (వ.నెం 2 కొరకు).

**టెండరు ముగింపు తేదీ మరియు సమయం:** 07.11.2024న 1500 గంటలకు (రెండు టెండర్లకు).

ఇందుకు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు ఇ-టెండర్లకు సంబంధించి పోస్టు / కొరియర్ / ఫ్యాక్స్ లేదా స్వయంగా తమ సంస్థ లెటర్ హెడ్స్ పైన, సకాలంలో అందునట్లు పంపినప్పటికి అంగీకరించబడవు. అట్టి అన్ని మాన్యువల్ ఆఫర్లు చెల్లుబాటు కానివిగా పరిగణించబడతాయి మరియు ఎలాంటి పరిశీలన లేకుండానే తిరస్కరించబడతాయి.

పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు www.ireps.gov.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి.

సూచన: విశ్వసనీయ టెండరుదారులు ఈ టెండరుకు సంబంధించి ఏదైన మార్పులు / సవరణలు కోసం టెండరు ముగింపు తేదీకి 15 (పదిహేను) రోజులు ముందుగా ఈ టెండరును మరొకసారి చూడవలసినదిగా సలహానీయటమైనది.

డివిజనల్ రైల్వే మేనేజర్ (ఇంజనీరింగ్), వాల్తేరు

PR-638/P/24-25


# తుఫాన్ ను ఎదుర్కొనేందుకు జీవీఎంసీ సంసిద్ధం



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం బుధవారం నాటికి తుఫానుగా మారే అవకాశం ఉన్నందున పొంచివున్న తుఫాన్ ను ఎదుర్కొనేందుకు జివిఎంసి యంత్రాంగం సిద్ధంగా ఉందని, జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ సోమవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ బంగాళాఖాతంలో సోమవారం ఏర్పడిన అల్పపీడనం బుధవారం నాటికి తుఫానుగా మారే అవకాశం ఉన్నందున ఎటువంటి ముప్పునైనా ఎదుర్కొని ప్రజలకు సేవలు అందించుటకు గానూ జివిఎంసి యంత్రాంగం సిద్ధంగా ఉందని, అలాగే నగరంలో ఉన్న కొండవాలు, లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ విషయమై విశాఖ జిల్లా కలెక్టరు ఎమ్.ఎన్.హరేంధిర ప్రసాద్ తుఫాన్ ముప్పును ఎదుర్కొనేందుకు జివిఎంసి యంత్రాంగం సంసిద్ధంగా ఉండాలని టెలీకాన్ఫరెన్స్ ద్వారా ఆదేశించారన్నారు. తుఫాన్ ప్రభావం వలన ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా జీవీఎంసీ పునరావాస కేంద్రాలను సిద్ధం చేసిందని కమిషనర్ తెలిపారు. తుఫాన్ వలన చెట్లు విరిగిపోయే ప్రమాదం ఉన్నందున వాటిని ఎప్పటికప్పుడు తొలగించుటకు వాహనాలను, ట్రీ కటింగ్ మిషన్లను, సిబ్బందిని సిద్ధం చేశామన్నారు. అలాగే తుఫాన్ ప్రభావం వలన ఈదురుగాలులు వీసే అవకాశం ఉన్నందున విద్యుత్ స్తంభాలు విరిగే ప్రమాదం ఉందని అందుకు తగిన విధంగా అధికారులు చర్యలు చేపట్టేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. లోతట్టు, కొండవాలు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అవసరమైతే జీవీఎంసీ ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లాలని కమీషనరు సూచించారు. 600 మందితో రాపిడ్ రెస్క్యూ టీమ్ లను ఏర్పాటు చేశామని వారి ద్వారా నిరంతరం తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలో సహాయక చర్యలు చేపట్టడం జరుగుతుందని, అలాగే సహాయక చర్యల కొరకు జెసిబిలు-16, టిప్పర్లు-16 లను సిద్ధం చేయడమైనదన్నారు. కాలువలు పొంగిపొర్ల కుండా ముందస్తుగా కాలువలలో పూడికను తొలగించి వర్షపు నీరు సాఫీగా సాగే విధంగా కాలువలను పరిశు భ్రపరచడమైనదన్నారు. ప్రజలకు అందించవలసిన త్రాగునీటి సరఫరాలో అంతరాయం లేకుండా చేయుటకు జనరేటర్లను అందుబాటులో ఉంచాలని అధికారులకు ఆదేశించడమైనదన్నారు. 36 పల్లపు ప్రాంతాలను గుర్తించి వాటికి మ్యాపింగ్ చేసి నిరంతరం పర్యవేక్షణ చేయడమైనదని తెలిపారు. శిథిల వ్యవస్థలో ఉన్న పురాతన భవనాలను గుర్తించి అందులో ఎవరైనా నివసిస్తే వారిని అధికారులు పునరావాస కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు. కాలువలలో అడ్డంకులను ఎప్పటికప్పుడు తొలగించి వర్షపు నీరు సాఫీగా పోయే విధంగా పర్యవేక్షించాలని, పల్లపు ప్రాంత ప్రజలు, కొండవాలు ప్రాంత ప్రజలు అను నిత్యం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తుఫాను సంభవించినప్పుడు జరిగిన ఇబ్బందులను తెలియజేయడానికి జివిఎంసి టోల్ ఫ్రీ 1800 4250 0009 నెంబరుకు ప్రజలు తెలియజేయవచ్చునని కమీషనరు ప్రజలకు పత్రికా ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేసారు.

## రహదారి కష్టాలకు చెక్ పెట్టిన కార్పొరేటర్ కు అభినందనల వె వెల్లువ



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): 95వ వార్డు పరిధిలోని పురుషోత్తపురం, హెచ్ బి కాలనీ ప్రాంతవాసులు తమ రహదారి దుస్థితిని వివరిస్తూ స్థానిక కార్పొరేటర్ ముమ్మన దేముడుకు విన్నవించుకున్నారు. గుంతలు తేలి వాహనయోగ్యం కాకుండా కొంతకాలంగా నివాసితుల్ని వేధిస్తున్న ఈ సమస్యకు కార్పొరేటర్ సత్వరం స్పందించారు. ఈ మేరకు సోమవారం గుంతల్ని యుద్ధ ప్రాతిపదికన పూడ్పించి, తాత్కాలిక ఉపశమనం కలుగజేశారు. శాశ్వత రహదారి నిర్మాణానికి జీవీఎంసీ ఉన్నతాధికారులతో చర్చించి, తదుపరి కార్యాచరణ చేస్తానని కార్పొరేటర్ దేముడు అన్నారు. తమ సమస్య పరిష్కారం పట్ల కంఫర్ట్ హెూమ్స్, హౌసింగ్ బోర్డు కాలనీ నివాసితులు సంతోషం వ్యక్తం చేసి కార్పొరేటర్ ను అభినందించారు.

# అనకాపల్లి జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా





అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర ప్రభుత్వం సాధారణ బదిలీల్లో భాగంగా విశాఖపట్నం సిటీ డిసిపి-2 గా పనిచేస్తూ, అనకాపల్లి జిల్లా ఎస్పీగా బదిలీ పై వచ్చి సోమవారం తుహిన్ సింహ అనకాపల్లి జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఎస్పీ గా బాధ్యతలు స్వీకరించారు.అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా 2017 బ్యాచ్ కి చెందిన ఐపిఎస్ అధికారి. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీగా 2023 నుండి 2024 మరియు ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో నర్సీపట్నం సబ్ డివిజన్ ఏఎస్పీ గా 2021-22 సంవత్సరంలో చేసిన అనుభవం ఉందని తెలిపారు.ఈ సందర్భంగా మీడియాతో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ నాకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి జిల్లా ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు. పోలీసు శాఖకు మంచి పేరు తెచ్చేలా పనిచేస్తానని, గంజాయి అక్రమ రవాణా అరికట్టేందుకు పటిష్ట చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇతర చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై పటిష్టంగా ఎన్ఫోర్స్మెంట్ నిర్వహిస్తామన్నారు. సైబర్ క్రైమ్ పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ తదితర సమస్యలపై ప్రధానంగా దృష్టి సారించి కఠిన చర్యలు తీసుకుంటానని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజల సహకారంతో వారి ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయంగా పనిచేయడం జరుగుతుందని ఇందుకు పోలీస్ అధికారులు, మీడియా సహకారం అందించాలని తెలియజేశారు. అనంతరం పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా పోలీస్ అమరవీరుల స్మృతి స్థూపం వద్ద గౌరవ వందనం చేసి పుష్పగుచ్చాలు ఉంచి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎల్.మోహన్ రావు, అనకాపల్లి సబ్ డివిజన్ ఇన్చార్జి డీఎస్పీ బి.అప్పారావు, పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ కె.వి.సత్యనారాయణ,

ఏ.ఆర్ డీఎస్పీ పి.నాగేశ్వరరావు, ఇన్స్పెక్టర్లు లక్ష్మణ మూర్తి, బాల సూర్యరావు, లక్ష్మి, వినోద్ బాబు, రమేష్, మన్మధరావు, సతీష్, నరసింహమూర్తి, సంజీవరావు మరియు ఇతర జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 23న ఏపీ ప్రభుత్వ నర్సస్ అసోసియేషన్ ఎన్నికలు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఈ నెల 23వ తేదీన ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ నర్సస్ అసోసియేషన్ (రిజిస్టర్ నెంబర్ 21/1973) విశాఖపట్నం జిల్లా యూనిట్ ఎన్నికలు జరుగుతాయని జిల్లా యూనిట్ ఎన్నికల అధికారి, అసిస్టెంట్ రిజిస్ట్రార్ బి. శ్రీనివాస్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆ రోజు ఉదయం 8.00 నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు కేజీహెచ్ లోని యూనియన్ బ్యాంకు పక్కనున్న భవనంలోని నర్సస్ క్లాక్ రూమ్ లో సీక్రెట్ బ్యాలెట్ విధానంలో ఎన్నికలు జరుగుతాయన్నారు. ఉమ్మడి విశాఖపట్టణం జిల్లాలోని ఓటర్లందరూ ఈ ప్రక్రియలో భాగస్వామ్యమై తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ప్రతి ఓటరూ తప్పకుండా ఐడెంటిటీ కార్డుతో పాటు ఒరిజినల్ ఆధార్ కార్డు లేక ఏదైనా ఒరిజినల్ ఫొటో గుర్తింపు కార్డు తెచ్చు కోవాలని చెప్పారు.

పోటీ చేసే అభ్యర్థులు ఎవరూ కూడా పోలింగ్ కేంద్రానికి 200 మీటర్ల పరిధిలో ఏ విధమైన ప్రచార బ్యానర్లు, ఫ్లెక్సీలు, టెంట్లు ఏర్పాటు చేయరాదని ప్రకటనలో స్పష్టం చేశారు. నిబంధనలు తు.చ. పాటించి ఎన్నికలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు అందరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## పెద పెంకిలో బోద వ్యాధి వ్యాప్తి చెందకుండా చర్యలు

పార్వతీపురం మన్యం జిల్లా బలిజిపేట మండలం పెదపెంకి గ్రామంలో బోద వ్యాధి వ్యాప్తి చెందకుండా చర్యలు చేపట్టాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశాలిచ్చారు. సోమవారం విజయనగరం జిల్లా గుర్ల మండలంలో అతిసార ప్రబలిన ప్రాంతాల్లో పర్యటన అనంతరం ఉపముఖ్యమంత్రి విజయనగరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల కలెక్టర్లతోను, అధికారులతోను సమీక్షించారు. ఈ సందర్భంగా పెద పెంకిలో నెలకొన్న బోద వ్యాధి సమస్య, ఆ వ్యాధి నిరోధానికి చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. పవన్ కల్యాణ్ మాట్లాడుతూ 'బోద వ్యాధి వ్యాప్తి చెందకుండా పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి. పరిసరాలు పరిశుభ్రత, ఇతర ఆరోగ్య చర్యలు తీసుకోవాలి. కొద్ది సంవత్సరాల క్రితం బలిజిపేట ప్రాంతంలో పర్యటించినప్పుడు ఈ సమస్య నా దృష్టికి వచ్చింది. ప్రజలకు ఈ సమస్యపై అవగాహన కల్పించాలి' అన్నారు.

పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ శ్రీ ఎ.శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో పారిశుధ్య కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టామని చెప్పారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు, కాలువల శుభ్రత, తుప్పలను తొలగించడం, దోమలు నివారణ చర్యలు చేపడుతున్నట్లు, ఫాగింగ్ నిర్వహిస్తున్నామని వివరించారు. తాగు నీటి పథకాల వద్ద శుభ్రత పాటించడటం తోపాటు క్లోరినేషన్ చేస్తున్నామన్నారు. పెద పెంకిలో ప్రత్యేక చర్యలు చేపట్టడమే కాకుండా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని ఆయన వివరించారు. ఆ గ్రామంలో 19 రౌండ్లు మందులు సరఫరా చేశామని, మైక్రో ఫైలేరియా లార్వా సర్వే కోసం ప్రణాళికలు తయారు చేశామని చెప్పారు.

# గత అయిదేళ్లలో రాష్ట్రంలో నీటిశుద్ధి ఫిల్టర్ బెడ్లను మార్చిన పాపాన పోలేదు

విజయనగరం : 'గత ప్రభుత్వం గ్రామీణ వ్యవస్థను అస్తవ్యస్తం చేసింది. పంచాయతీలకు నిధులు ఇవ్వడం కాదు కదా... కనీసం రక్షిత తాగు నీరు కోసం శుద్ధి చేసే ఫిల్టర్ బెడ్లను కూడా మార్చలేదు. ఫలితంగా గ్రామీణ తాగునీటి సరఫరాలో లోపాలు తలెత్తి కలుషిత జలాలు సరఫరా అవుతున్నాయ'ని ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు అన్నారు. గత ప్రభుత్వం మీద తప్పులు తోసేయాలని ఈ మాటలు చెప్పడం లేదని, రూ.600 కోట్లు వెచ్చించి రుషికొండ మీద రాజభవనం కట్టుకున్నారు తప్పితే, ఆ డబ్బుతో పేద ప్రజలకు మంచినీరు అందేలా ఫిల్టర్ బెడ్లను మార్చాలన్న ఆలోచన రాకపోయిందే అన్న ఆవేదనే నన్ను ఈ మాటలు మాట్లాడేలా చేస్తోందన్నారు. ఆ మొత్తంతో రక్షిత తాగు నీటికి నిర్వహణ పనులు చేసి ఉంటే ప్రజలకు ఆరోగ్యం దక్కేది అని చెప్పారు. గత ప్రభుత్వ పాలకులు చేసిన తప్పిదాలను సరిజేయడానికి తమ పాలనా సమయం సరిపోతోందని నిరాశను వ్యక్తం చేశారు. విజయనగరం జిల్లా, గుర్ల గ్రామంలో అతిసార ప్రభావంతో మృతి చెందిన బాధిత కుటుంబాలను పరామర్శించిన అనంతరం శ్రీ పవన్ కళ్యాణ్ గారు విజయనగరం కలెక్టరేట్లో జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రి శ్రీ కొండపల్లి శ్రీనివాస్ గారు, జిల్లాకు చెందిన ఎంపీ, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.

ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "కూటమి ప్రభుత్వం ప్రజా ప్రయోజనాలకు కట్టుబడి ఉంది. ప్రజల సమస్యల పట్ల పూర్తిస్థాయి బాధ్యతతో ఉంటుంది. గత ప్రభుత్వంలో జరిగిన తప్పులను సరిదిద్దడానికే మాకు చాలా సమయం పడుతోంది. నా శాఖల బాధ్యతలు తీసుకున్న తరవాత గత ప్రభుత్వ హయాంలోని లెక్కలు చూస్తుంటే, నిధుల మళ్లింపు చూస్తుంటే గ్రామీణ పరిపాలన మీద ఇంత నిర్లక్ష్యం చేశారా అని బాధేస్తోంది. అధికారులు, సిబ్బందిని దేనిపై ప్రశ్నించినా గత ప్రభుత్వంలో నిధుల లేమి, నిర్లక్ష్యం, నిర్లిప్తతే సమాధానం అవుతోంది. పాలన విషయాల్లో మేం తప్పించుకోవాలని భావించడం లేదు. ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, తగిన చర్యలు తీసుకుంటాం.

**జల్ జీవన్ కు నిధులొచ్చాయి**

గత ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు అందాల్సిన 15వ ఆర్థిక సంఘం నిధులను పూర్తిగా దారి మళ్లించింది. రూపాయి కూడా పంచాయతీల ఖాతాల్లో జమ చేయలేదు. పంచాయతీల్లో నిధులు లేక నిర్వహణ లేక పలు పనులు మూలనపడ్డాయి. దీంతో గ్రామాల్లో అన్ని రకాలుగా పాలన కుంటుపడింది. పారిశుధ్య సమస్యలతోపాటు తాగునీటి సమస్యలు పంచాయతీలను చుట్టుముట్టాయి. గత పాలకులు చేసిన పాపాలు ఇప్పుడు బయటపడి శాపాలుగా మారుతున్నాయి.

విజయనగరం జిల్లా గుర్ల ఘటన చాలా బాధాకరం. స్వచ్ఛమైన తాగు నీరు పొందటం అనేది పౌరుల ప్రాథమిక హక్కు. అది కలుషితం కావడం బాధాకరం. గ్రామాల్లో స్వచ్ఛమైన తాగునీరు ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వ జల్ జీవన్ మిషన్ కింద ఈ నెల 18వ తేదీన రూ.580 కోట్ల నిధులు వచ్చాయి. ఆ నిధులను పూర్తిస్థాయిలో వినియోగిస్తే మరిన్ని నిధులు వచ్చేందుకు అవకాశం ఉంది. గ్రామాల్లో తాగునీటి వ్యవస్థను పూర్తిస్థాయిలో ఆధునికరించేందుకు జలజీవన్ మిషన్ నిధులను వినియోగించుకుంటాం. ప్రతి అవకాశాన్ని వినియోగించుకొని పూర్తి స్థాయిలో అన్ని గ్రామాలకు రక్షిత మంచినీరు అందించేలా తగిన చర్యలు తీసుకుంటాం.

**చంపానది కాలుష్య నివారణపై దృష్టి**

గుర్ల అతిసారం ఘటనకు చంపావతి నది కాలుష్యం కారణమని అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. చంపావతి నది నుంచి 29 గ్రామాలకు నీరు సరఫరా అయ్యే పంపింగ్ స్కీంను పరిశీలించాను. ఇతర గ్రామాల్లో నీటి కాలుష్యం తక్కువే అయినా గుర్లకు సంబంధించి పైపులైన్లలో నీరు ఒత్తిడి వల్ల వెనక్కు వచ్చే సమయంలో కలుషితం అయి ఉండొచ్చని తెలుస్తోంది. దీనికి ప్రధాన కారణం చంపావతి నది నీరు పూర్తి స్థాయిలో కలుషితం అయిపోయింది. దాన్ని నివారించాలి. నదిలో, నది ఒడ్డున చెత్తను వేయడం వల్ల అది కుళ్లిపోయి నది నీటిలో కలుస్తోంది. అదే నీటిని మళ్లీ ప్రజలు శుద్ధి చేయకుండానే తాగుతున్నారు. దీనివల్ల అతిసారంతోపాటు ఇతర వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది. గ్రామాల్లో తాగునీటి వనరులను భద్రంగా ఉంచుకునే విషయంలో శాశ్వత పరిష్కారం ఆలోచిస్తున్నాం. మంచి నీటి చెరువులు, కుంటలు ఇతర మంచినీటి వనరుల పాయింట్లను తీర్చిదిద్ది, అక్కడ ఏ మాత్రం అపరిశుభ్రత లేకుండా చర్యలు తీసుకుంటాం. చుట్టూ వాకింగ్ ట్రాక్ నిర్మిస్తే గ్రామీణుల ఆరోగ్యానికి కూడా రక్షణగా ఉంటుంది.

**బహిరంగ మలవిసర్జనపై చైతన్య కార్యక్రమాలు**

గ్రామాల్లో ఇప్పటికీ బహిరంగ మలవిసర్జన జరుగుతోంది.ఇళ్లలోని మరుగు దొడ్లను గ్రామీణులు వాడటం లేదు. దీంతో నదీ ప్రాంతాలు, కాలువలు, వాగులు, వంకలు కలుషితం అవుతున్నాయి. గుర్ల ఘటనకు కూడా చంపావతి నది ఒడ్డున బహిరంగ మలవిసర్జన కూడా కారణం. దీనిపై జిల్లా కలెక్టరు శ్రీ అంబేడ్కర్ గారి ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలోనూ చైతన్యం కార్యక్రమాలు నిర్వహించాలని సూచించాను. దీనిపై ప్రజల్లో కూడా అవగాహన రావాల్సిన అవసరం ఉంది. బహిరంగ మల విసర్జన చేస్తే అది మీ అనారోగ్యానికి దారి తీయడంతో పాటు... ఇతరుల ఆరోగ్యాన్ని హరిస్తుందని తెలుసుకోవాలి. బహిరంగ మల విసర్జన నిరోధానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు, నిధులు వెచ్చిస్తున్నాయి. అవసరం అని చెప్పిన వారికి వెంటనే వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మిస్తున్నారు. దీన్ని ప్రజలు ఉపయోగించుకునేలా క్షేత్రస్థాయి సిబ్బంది అవగాహన పెంచాలి. అప్పుడే ప్రజలంతా నిండు ఆరోగ్యంతో ఉంటారు.

**మృతుల కుటుంబాలకు వ్యక్తిగతంగా రూ.లక్ష సాయం**

గుర్ల ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు సీనియర్ ఐఏఎస్ అధికారి విజయానంద్ గారిలో విచారణ చేయించాలని ఆదేశించారు. అతిసారానికి గల కారణాలు ఏమిటో పూర్తిస్థాయిలో నివేదిక ప్రకారం ప్రభుత్వం తరఫు నుంచి బాధితులకు తగిన పరిహారం అందిస్తాం. ప్రస్తుతం నా సొంత నిధుల నుంచి బాధిత పది మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. లక్ష చొప్పున అందిస్తాను. మృతుల పిల్లల విద్యకు తగిన భరోసా ఇస్తాం. మానవతా దృక్పథంతో ఈ నిధులు వారి కుటుంబానికి ఆసరాగా నిలుస్తాయని భావిస్తున్నాను. నివేదిక వచ్చిన తర్వాత ప్రభుత్వం కూడా తగిన విధంగా స్పందిస్తుంది. రాష్ట్రంలో ఉన్న పంచాయతీల్లో ముఖ్యంగా తాగునీటి అవసరాలకు సంబంధించి పనులపై దృష్టి పెడతాం. దీనికి ఒక పక్కా ప్రణాళికతో ఇటు రాష్ట్ర ప్రభుత్వం నిధులు అవసరమైతే కేంద్ర ప్రభుత్వం నిధులను తీసుకువచ్చేలా ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారితో మాట్లాడుతాను. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో గ్రామీణ ప్రాంతాల్లో రక్షిత తాగునీటి వ్యవస్థకు జీవం పోస్తాం" అని చెప్పారు. సమావేశంలో విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యేలు కళా వెంకటరావు, లోకం నాగ మాధవి, అదితి గజపతిరాజు, కోళ్ల లలిత కుమారి, నిమ్మక జయకృష్ణ, శ్రీ బోనెల విజయ్ చంద్ర, శ్రీ ఈశ్వరరావు, జిల్లా కలెక్టర్ శ్రీ అంబేడ్కర్ తదితరులు పాల్గొన్నారు.

# పాదాల్లో వాపు ఉంటే హైబీపి ఉన్నట్లేనా



ఈ కారణంగా త్వరగా ట్రీట్‌మెంట్ తీసుకోవచ్చు. హైబీపి లక్షణాలను పట్టించుకోకపోవడం వల్ల ఆరోగ్య సమస్యలు వస్తాయి. స్ట్రోక్స్, గుండెపోటు వంటి ప్రాణాంతక సమస్యలు కూడా వస్తాయి. కాబట్టి కొన్ని విషయాలు తెలుసుకుని తీరాల్సిందే.

**పాదాల్లో వాపు..** హైబీపి కారణాంగా గుండె ఎక్కువ పని చేయాల్సి ఉంటుంది. ఎక్కువకాలం ఇలానే ఉంటే గుండె కండరాలు మందంగా అవుతాయి.రక్తసరఫరా కూడా తగ్గుతుంది. ఇది చివరికి మీ చీలమండలంలో ద్రవం ఏర్పడడానికి దారి తీస్తుంది. దీని వల్ల వాపు వస్తుంది.

మీ కాళ్ళను పైకి లేపి కూర్చోవడం వల్ల మీ రక్తం మరింత స్వేచ్ఛగా ప్రవహిస్తుంది. వాపును తగ్గించడంలో సాయపడుతుంది. అయినప్పటికీ, వాపు అనేది ఓ పెద్ద సమస్య లక్షణంగా చెప్పుకోవచ్చు. హైపర్ టెన్షన్ వాపు తాత్కాలిక పరిష్కారాల ద్వారా పరిష్కారమవ్వదు. కాబట్టి సరైన ట్రీట్‌మెంట్ అవసరం.

**రాత్రుళ్ళు టాయిలెట్..** ఇటీవలి అధ్యయనం నోక్టురియా( రాత్రి సమయంలో మూత్ర విసర్జన)ని పరిశీలించింది. రాత్రిపూట మూత్ర విసర్జన చేయడానికి అధిక ఉప్పు తీసుకోవడం, హైబీపితో ముడిపడి ఉందని నిపుణులు చెబుతున్నారు. మూత్రవిసర్జన చేయడానికి రాత్రుళ్ళు లేవడం వల్ల రక్తపోటు వచ్చే అవకాశం 40 శాతం ఎక్కువగా ఉందని నిపుణులు చెబుతున్నారు.

రాత్రుళ్లు నోక్టురియా సంఘటలన సంఖ్య పెరగడంతో హైబీపి ప్రమాదం గణనీయంగా పెరిగిందని నిపుణులు చెబుతున్నారు. కాబట్టి ఈ విషయంలో జాగ్రత్తగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు.

**లైంగిక సమస్యలు..** హైబీపి రక్తనాళాల పొరను దెబ్బతీస్తుంది. ఇది ధమనులను గట్టి పడేలా, ఇరుకైనదిగా చేస్తుంది. దీనినే అథెరోస్క్లోరోసిస్ అంటారు. ఇది శరీరంలో రక్తప్రసరణను తగ్గిస్తుంది. ఇది పురుషాంగంపై కూడా ప్రభావం చూపిస్తుంది. దీని వల్ల కొంతమంది పురుషులు అంగస్తంభన సమస్యలు ఎదుర్కొంటున్నారు. హైబీపి స్కలన సమయంలో సమస్యను తీసుకొస్తుంది. లైంగిక కోరికలను తగ్గిస్తుంది. పురుషులు లైంగిక సమస్యలు ఎదుర్కొంటే వైద్యులను కలవడం మంచిది.

అధిక రక్తపోటుని తగ్గించేందుకు అవసరమైన మందులు తీసుకుంటారు. అయితే, వీటివల్ల కూడా కొన్ని దుష్ప్రభావాలు ఉంటున్నాయని నిపుణులు చెబుతున్నారు.

**బీపి లక్షణాలు..** బీపి ఎక్కువగా ఉంటే కనిపించే కొన్ని లక్షణాలని చూద్దాం.

ఛాతీలో నొప్పి, తలతిరగడం, తలనొప్పి, మసకగా కనిపించడం, ముక్కునుండి రక్తం కారటం, శ్వాస సమస్యలు.

ఇలాంటి లక్షణాలు కనిపించినప్పుడు కచ్చితంగా వైద్యులను కలిసి చెక్ చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. వారి సలహా మేరకు మెడిసిన్ వాడడం మంచిదని జాగ్రత్తలు తీసుకోవడం మరవొద్దని సూచిస్తున్నారు.

**ఏమేం జాగ్రత్తలు..** డాక్టర్స్ సూచించిన మందులు వాడడంతో పాటు, మీ బీపి ని కంట్రోల్ చేసేందుకు మంచి లైఫ్‌స్టైల్‌ని పాటించాలి. అధికబరువు, ఊబకాయాన్ని తగ్గించాలి. పొత్తికడుపు చుట్టూ ఉన్న బెల్లీని తగ్గించుకునేందుకు క్రమం తప్పకుండా వర్కౌట్ చేయండి. రోజంతా చురుగ్గా ఉండేలా చూసుకోండి. ఆరోగ్యకరమైన, సమతుల్యమైన ఆహారాన్ని తీసుకోండి. ఉప్పు వాడకాన్ని తగ్గించండి. మద్యపానాన్ని తగ్గించండి. ఒత్తిడిని దూరం చేసే ప్రయత్నం చేయండి.క్రమం తప్పకుండా బీపి లెవల్స్ చెక్ చేయించుకోవడం మంచిది.

# షుగర్ ఉన్నవారు వారం రోజులు ఇలా తింటే మంచిదట



షుగర్ లెవల్స్ ఎక్కువగా ఉన్నవారికి నీరు మంచిది. నీరు మీ రోజువారి డైట్‌లో చాలా ముఖ్యం. ప్రతిరోజూ 3 నుంచి 4 లీటర్ల నీటిని తప్పనిసరిగా తీసుకోవాలి. దాంతో పాటు నానబెట్టిన మెంతులు, మెంతి గింజలతో రోజూను ప్రారంభించడం మంచిది. వాల్‌నట్స్, బాదం పప్పులు కూడా ఉదయాన్నే తినడం మం చిది. అదే విధంగా 7 డేస్ డైట్ ప్లాన్‌లో మంచి రిజల్ట్ చూసేందుకు గ్రీన్ టీ తీసుకోండి. మీ చక్కెర స్థాయిని నియం త్రించడంలో మీకు సాయపడే పోషకా హార నిపుణులు నిక్కి సాగర్ రూపొం దించి 7 డేస్ట్ డైట్ ప్లాన్ ఇక్కడ ఉంది.

సోమవారం..

బ్రేక్‌ఫాస్ట్ : బాదం, వాల్‌నట్స్‌తో పాటు ఓట్‌మీల్. లో ఫ్యాట్ మిల్క్ వాడడం చాలా మంచిది. ఓట్స్‌లో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. షుగర్‌ని దూరం చేయడంలో ఇది బాగా సాయపడుతుంది.

లంచ్ : 1 రోటీ, కప్పు బ్రౌన్ రైస్. ఓ కప్పు చికెన్ లేదా పనీర్, ఓ గిన్నె పెరుగు తీసుకోవచ్చు.

స్నాక్స్ : ఓ యాపిల్, బెర్రీలతో పాటు చెర్రీలు కలిసిన ఫ్రూట్ బౌల్.

రాత్రి భోజనం : 1 లేదా 2 రోటీలతో పాటు ఓ కప్పు పప్పు, కాలీఫ్లవర్స్, పుట్టగొడుగులు, బ్రోకలీ వీటితో నచ్చిన కూరగాయలను సాటెడ్ చేసి ఓ కప్పు వరకూ తీసుకోవచ్చు.

మంగళవారం :

బ్రేక్‌ఫాస్ట్ : ఎగ్ ఫ్రై లేదా 2 గుడ్ల తెల్లసొనతో గోధుమ రొట్టె, ఆరెంజ్, జామ పండ్లు తీసుకోవచ్చు.

లంచ్ : ఓ కప్పు బ్రౌన్ రైస్ లేదా 1 చపాతీతో పాటు ఫిష్ ఫ్రై లేదా వెజిటేబుల్ ఫ్రైతో పాటు పెరుగు.

స్నాక్స్ : ఓ కప్పు మొలకలు లేదా ఉడికించిన మొక్కజొన్న

రాత్రి డిన్నర్ : 1 లేదా 2 చపాతీలు, కప్పు పప్పు, వెజిటేబుల్ సలాడ్ ఓ కప్పు

బుధవారం :

ఓ కప్పు పోహా లేదా బేసన్ కా చీల లేదా సూచీ చీలా, ఓ ఆమ్లెట్, బ్రెడ్ టోస్ట్ కూడా మంచి ఛాయిస్. ఓ ఆరెంజ్.

లంచ్ : చికెన్, పన్నీర్‌తో కప్పు బ్రౌన్ రైస్, ఓ కప్పు పెరుగు.

స్నాక్స్ : కొన్ని డేట్స్, రోస్టెడ్ నట్స్, మఖానా తీసుకోవచ్చు.

డిన్నర్ : హోల్ గ్రెయిన్ పాస్తా, కొన్ని టాస్డ్ గ్రీన్ వెజిటేబుల్స్.

గురువారం :

బ్రేక్‌ఫాస్ట్ : ఆరెంజ్ లేదా జామపండుతో వెజిటేబుల్ స్టఫ్డ్ పరాఠా

లంచ్ : బచ్చలి కూర లేదా ఎగ్ కర్రీతో రైస్.

స్నాక్స్ : వెజిటేబుల్ సూప్ లేదా చికెన్ కొత్తిమీర సూప్

డిన్నర్ : ఓ కప్పు క్వినోవా, ఓ కప్పు పప్పు.

శుక్రవారం ..

బ్రేక్ ఫాస్ట్ : బ్రౌన్ బ్రెడ్ శాండ్‌విచ్, యాపిల్, ఎగ్ పోచ్.

లంచ్ : అన్నం లేదా 1 చపాతీలో చికెన్ స్ట్యూ, పెరుగు

స్నాక్ : మఖానా ఫ్రై, సూప్

డిన్నర్ : ఉడికించిన కూరగాయలు, సాటెడ్ మష్రూమ్‌తో చపాతీ.

శనివారం ..

బ్రేక్‌ఫాస్ట్ : తాజా ఆరెంజ్ జ్యూస్‌తో ఉప్మా, పోహా లేదా ఇడ్లీ.

లంచ్ : వెజిటేబుల్ సలాడ్‌తో పాటు ఫిష్‌ఫ్రై లేదా ఎగ్ కర్రీతో అన్నం లేదా చపాతీ.

స్నాక్స్ : ఎక్కువ ప్రోటీన్ పనీర్ కట్‌లెట్స్, మొక్కజొన్న, శనగలతో మసాలా చాట్.

డిన్నర్ : పరాఠా, శనగల మసాలా.

ఆదివారం..

బ్రేక్‌ఫాస్ట్ : తాజా పండ్ల రసంతో పాటు ప్లెయిన్ దోశ లేదా మూంగ్ చీలా లేదా దాలియా.


లంచ్ : దాల్ మఖానీతో అన్నం లేదా చపాతీ మరియు కప్పు సలాడ్.

స్నాక్స్ : కాకర, అరటి చిప్స్

డిన్నర్ : వెజిటేబుల్ పులావ్ లేదా ఎగ్ పులావ్

ఈ 7 రోజుల హెల్దీ ఫుడ్‌తో మీ డయాబెటిక్ మీల్ ప్లాన్‌ని ప్రారంభించండి.

# కిడ్నీ సమస్యలు ఉన్నవారు నిమ్మరసం తాగవచ్చా? అలా తాగితే ఏమవుతుందో తెలుసా?



నిమ్మకాయ మీకు వివిధ ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. నిమ్మకాయలలో విటమిన్ సి అధికంగా ఉంటుంది, ఇది కాల్షియం శోషణను మెరుగుపరుస్తుంది, ఇది సరైన ఎముక సాంద్రతను నిర్వహించడానికి ముఖ్యమైనది. నిమ్మ నీరు ఒక రిఫ్రెష్ డ్రింక్. అందుకే లెమన్ డ్రింక్‌ని చాలా మంది ఇష్టపడతారు. కిడ్నీ రోగులు ఏమి తినాలి, త్రాగాలి మరియు దూరంగా ఉండాలి అనే విషయంలో చాలా గందరగోళం ఉంది.

నిమ్మకాయ మీకు వివిధ ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. నిమ్మకాయలలో విటమిన్ సి అధికంగా ఉంటుంది, ఇది కాల్షియం శోషణను మెరుగుపరుస్తుంది, ఇది సరైన ఎముక సాంద్రతను నిర్వహించడానికి ముఖ్యమైనది. నిమ్మ నీరు ఒక రిఫ్రెష్ డ్రింక్. అందుకే లెమన్ డ్రింక్‌ని చాలా మంది ఇష్టపడతారు. కిడ్నీ రోగులు ఏమి తినాలి, త్రాగాలి మరియు దూరంగా ఉండాలి అనే విషయంలో చాలా గందరగోళం ఉంది.

అందువల్ల, వారు చాలా పానీయాలకు దూరంగా ఉండాలి. చాలా మంది తాగే లెమన్ వాటర్ తమకు మంచిదా అని కిడ్నీ పేషెంట్లు ఆశ్చర్యపోవచ్చు. కిడ్నీ రోగులకు నిమ్మరసం మంచిదా? ఇది చెడ్డదా అనే దాని గురించి మీరు ఈ కథనంలో తెలుసుకోవచ్చు.

మూత్రపిండాల వ్యాధికి నిమ్మరసం మంచిదా? రక్తం నుండి విషాన్ని మరియు వ్యర్థాలను తొలగించడానికి మన మూత్రపిండాలు బాధ్యత వహిస్తాయి. రక్తపోటును నియంత్రించడంలో, ఎముకల ఆరోగ్యాన్ని, క్రియేటినిన్ మరియు యూరిక్ యాసిడ్ వంటి రసాయనాల స్థాయిలను నిర్వహించడంలో మూత్రపిండాలు పాత్ర పోషిస్తాయి.

ప్రమాదకరమైన సమస్యలకు దారి తీస్తుంది మీ మూత్రపిండాలు మీ రక్తాన్ని ఫిల్టర్ చేయలేకపోవడాన్ని దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధి అంటారు. అంటే రక్తంలో విషపదార్థాలు, వ్యర్థ పదార్థాలు కలిసిపోతాయన్నమాట. ఇది స్ట్రోక్స్ మరియు గుండె జబ్బులు వంటి ప్రమాదకరమైన ఆరోగ్య సమస్యలకు దారి తీస్తుంది.

నిమ్మ నీరు విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు మరియు సిట్రిక్ యాసిడ్ పుష్కలంగా ఉండే లెమన్ వాటర్ తాగడం వల్ల దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధి ఉన్నవారు సురక్షితంగా ఉంటారు.

నిమ్మరసం నీరు క్రియేటినిన్ తగ్గించ డంలో సహాయపడు తుందా? లెమన్ వాటర్ తీసుకోవడం వల్ల క్రియాటినిన్ స్థాయిలను తగ్గించడంలో తక్కువ ప్రభావం ఉంటుంది. కానీ అది దాని అభివృద్ధికి దోహదపడదు. క్రియాటినిన్ వ్యర్థ రసాయనం. ఇది మన కండరాలపై అరిగిపోయిన ఫలితం. ఒక వ్యక్తికి ఎంత ఎక్కువ కండరాలు ఉంటే రక్తంలో అంత క్రియేటినిన్ ఉంటుంది.

క్రియేటిన్ స్థాయిలు మూత్రపిండాల ద్వారా విసర్జించే క్రియాటినిన్ మొత్తాన్ని క్రియాటినిన్ క్లియరెన్స్ అంటారు. ఆరోగ్యవంతమైన వ్యక్తిలో, క్రియేటినిన్ స్త్రీలకు నిమిషానికి 95ml మరియు పురుషులకు నిమిషానికి 120ml. క్రియేటినిన్ క్లియరెన్స్ వయస్సు, పరిమాణం మరియు మూత్రపిండాల పరిస్థితిపై ఆధారపడి ఉంటుంది. నిమ్మరసం లేదా నిమ్మరసం తీసుకోవడం వల్ల క్రియాటినిన్ స్థాయిలు పెరగవు లేదా తగ్గవు.

నిమ్మకాయ కిడ్నీలకు చెడ్డదా? నిమ్మరసం తాగడం వల్ల దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధి ఉన్నవారి పరిస్థితి మరింత దిగజారదు. అధికంగా తీసుకుంటే, అది ఇతర ఆరోగ్య సమస్యలను కలిగిస్తుంది. ఎక్కువ నిమ్మరసం నీరు వికారం, విరేచనాలు మరియు వాంతులు కలిగిస్తుంది. ఇది మూత్రవిసర్జనగా కూడా పనిచేస్తుంది, అంటే ఇది శరీరంలోని ద్రవాల విసర్జనను పెంచుతుంది, దీని ఫలితంగా తరచుగా మూత్రవిసర్జన జరుగుతుంది.

నిమ్మరసం తాగడానికి ఇదే సరైన సమయం లెమన్ వాటర్ తాగడానికి సరైన సమయం ఎప్పుడూ ఉండదు. ఇది శరీరంలో ఆల్కలీన్ వాతావరణాన్ని సృష్టిస్తుంది. కాబట్టి ఉదయాన్నే నిమ్మరసం తాగడం మంచిది. మీరు ప్రశాంతమైన నిద్ర తర్వాత మేల్కొన్నప్పుడు, మీ శరీరం అన్ని విషపదార్థాలను బయటకు పంపుతుంది మరియు pH సమతుల్యతను కాపాడుకోవడంలో సహాయపడుతుంది.

ఆరోగ్యకరమైన మూత్రపిండాల పనితీరు నిమ్మరసంలో అల్లం, తేనె కలిపి తాగాలి. పానీయంలోని యాంటీ ఆక్సిడెంట్ మరియు యాంటీ మైక్రోబయాల్ కంటెంట్ మూత్రపిండాల ఆరోగ్యకరమైన పనితీరుకు మద్దతు ఇస్తుంది.

# విటమిన్-ఈ వల్ల ప్రయోజనాలు తెలుసుకుంటే వదిలిపెట్టరు

విటమిన్లు, ఖనిజాలు మరియు బొటానికల్స్ చర్మాన్ని మృదువుగా మరియు ప్రకాశవంతంగా మార్చే మాయిశ్చరైజింగ్ పవర్‌హౌస్‌లుగా భావిస్తారు. ఆ జాబితాలో విటమిన్-ఈ కూడా ఒకటి. కొంత మంది దీనిని సప్లిమెంట్‌గా కూడా తీసుకుంటారు. అయితే చర్మ ఆరోగ్యానికి విటమిన్-ఈ నిజంగా ప్రయోజనకరమేనా..? చర్మ సంరక్షణలో విటమిన్-ఈ ముఖ్యమైన పాత్ర పోషిస్తుందా..? చర్మం పొడిబారడం, ముడతలకు చికిత్సగా చక్కగా పని చేస్తుంది.

విటమిన్-ఈ అంటే ఏమిటి? ఎలా సాయపడుతుంది? విటమిన్-ఈ అనేది కొవ్వులో కరిగే విటమిన్. ఇది యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. మీ శరీరం అంతటా కణాలను దెబ్బతినకుండా రక్షించడంలో సహాయపడుతుంది. ఇది స్కిన్ ఆయిల్ లో లభిస్తుంది. ఇది మీ చర్మంలో తేమను ఉంచడానికి సహజమైన అవరోధాన్ని సృష్టిస్తుంది. కాబట్టి ముఖం వంటి జిడ్డు గల చర్మ ఉపరితలాలు, విటమిన్-ఈ ని ఎక్కువ మొత్తంలో కలిగి ఉంటాయి. మరియు జిడ్డు చర్మం ఉన్న వారిలో సెబమ్(స్కిన్ ఆయిల్) ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటుంది.

విటమిన్-ఈ స్థాయిలతో పాటు సెబమ్ సహజంగా వయస్సుతో తగ్గుతుంది. విటమిన్-ఈ కూడా అతినీలలోహిత కాంతి మూలాల ద్వారా క్షీణిస్తుంది: లి సూర్యకాంతి లి చర్మశుద్ధి పడకలు లి కొన్ని ఫ్లోరోసెంట్, హాలోజన్ మరియు ప్రకాశించే లైట్ బల్బుల్లో విటమిన్-ఈ ఉంటుంది.

విటమిన్-ఈ చర్మానికి ఎలా ఉపయోగపడుతుంది? విటమిన్-ఈ అనేది గొప్ప మాయిశ్చరైజర్ గా పని చేస్తుంది. కానీ ఇది ప్రత్యక్ష ఔషధ పాత్రను కలిగి ఉంటే చాలా అధ్యయనాలలో అస్పష్టంగా ఉంది. దాని ప్రభావాలు చాలా సూక్ష్మంగా ఉంటాయి. ఇది సాధారణ చర్మం వృద్ధాప్యం మరియు తేమ లేకపోవడంతో కొంచెం సహాయపడటం మినహా ఏదైనా నిర్దిష్ట చర్మ పరిస్థితికి చికిత్స చేయదు.

మాయిశ్చరైజర్లలో, విటమిన్-ఈ: చర్మం తేమ కోల్పోకుండా ఆపుతుంది. కణాలను దెబ్బతినకుండా కాపాడుతుంది. చర్మాన్ని మృదువుగా చేస్తుంది.

అలాగే విటమిన్-ఈ యూవీ కిరణాలను గ్రహిస్తుంది. వాటి తీవ్రతను తగ్గిస్తుంది. సూర్య రశ్మి వల్ల కలిగే ప్రభావాన్ని తగ్గిస్తుంది. వాపు. ఎర్రబడటం. గట్టిపడటం ఇన్ని ఉపయోగాలు ఉన్నప్పటికీ.. విటమిన్-ఈ ను సన్ స్క్రీన్ ఆయిల్ కు ప్రత్యామ్నాయంగా చూడవద్దని వైద్యులు చెబుతున్నారు. రెండు రకాల UV కాంతి చర్మాన్ని దెబ్బతీస్తాయి. అతినీలలోహిత A (UVA) మరియు అతినీలలోహిత B (UVB). విటమిన్-ఈ కొంత UVB కాంతిని గ్రహించగలదు, కానీ అన్నింటినీ కాదు. అదనంగా, విటమిన్-ఈ UVA కాంతికి వ్యతిరేకంగా రక్షించదు. ఇది సన్ బర్న్ మరియు చర్మ క్యాన్సర్ కు దారి తీస్తుంది. అనేక అధ్యయనాలు విటమిన్-ఈ చర్మ క్యాన్సర్‌లను నిరోధించదు. చికిత్స చేయడంలో సహాయపడదని నిరూపించాయి. కాబట్టి, మీ చర్మాన్ని రక్షించుకోవడానికి సన్‌స్క్రీన్‌ను అప్లై చేసే మీ దినచర్యను కొనసాగించడం చాలా ముఖ్యం.

చర్మ ఆరోగ్యానికి విటమిన్-ఈ ఎలా ఉపయోగించాలి? మీ చర్మాన్ని రక్షించుకోవడానికి మీరు విటమిన్-ఈని ఉపయోగించే అనేక




మార్గాలు ఉన్నాయి. చర్మంపై స్వచ్ఛమైన విటమిన్ ఇ నూనెను రుద్దండి. పొడి, ఫ్లాకీ స్కిన్ ఉన్న వారు విటమిన్-ఈ ని ఉపయోగించడం వల్ల ప్రయోజనం పొందే అవకాశం ఉంది. ఎందుకంటే ఇది తేమను పెంచుతుంది. కానీ మీరు జిడ్డుగల, మొటిమలకు గురయ్యే చర్మం కలిగి ఉంటే, మీకు అదనపు విటమిన్-ఈ అవసరం లేదు. మీ సెబమ్ ఉత్పత్తిలో మీరు తగినంతగా పొందుతారు. సమయోచిత విటమిన్-ఈ నూనె ఉపరితలంలోకి చొచ్చుకుపోతుంది. చర్మం యొక్క ఎగువ మరియు మధ్య పొరలను రక్షిస్తుంది. తమ చర్మం తక్కువ పొడిగా మరియు దురదగా ఉండటానికి అవసరమైన వ్యక్తుల కోసం, విటమిన్-ఈ మంచి పని చేస్తుంది.

విటమిన్ ఇ ఉన్న ఉత్పత్తిని ఉపయోగించండి విటమిన్-ఈ కలిగి ఉన్న మాయిశ్చరైజర్ ను ఉపయోగించడం వల్ల చర్మ కణాలను చెక్కుచెదరకుండా ఉంచుతుంది. ఇది ఇతర పదార్థాలను చర్మంలోకి చొచ్చుకుపోకుండా మరియు చికాకు కలిగించకుండా నిరోధిస్తుంది. దీన్ని మీ చర్మ సంరక్షణ దినచర్యలో చేర్చడానికి విటమిన్-ఈ. లేబుల్‌లను కలిగి ఉన్న ఉత్పత్తుల కోసం చూడండి. వీటిని సాధారణంగా టోకోఫెరోల్ లేదా టోకోట్రినాల్‌గా జాబితా చేయండి. 0.1% తక్కువగా ఉండే మాయిశ్చరైజర్లు చర్మంలో విటమిన్ ఇ స్థాయిలను మెరుగుపరుస్తాయి. విటమిన్ సి మరియు ఇ రెండింటినీ కలిగి ఉన్న ఉత్పత్తులు మరింత మెరుగ్గా ఉంటాయి. ఈ యాంటీఆక్సిడెంట్లు కలిసి మెరుగ్గా పనిచేస్తాయి.

విటమిన్-ఈని తీసుకోండి మీరు మీ ఆహారంలో తగినంత విటమిన్-ఈని పొందాలి. ఆహారం ద్వారా విటమిన్-ఈ పొందలేనప్పుడు దానిని సప్లిమెంట్ ద్వారా కూడా పొందవచ్చు. అంతర్గత యాంటీ ఆక్సిడెంట్లు సూర్యరశ్మి వంటి బాహ్య బెదిరింపుల నుండి మమ్మల్ని రక్షించడంలో సహాయపడతాయని పలు అధ్యయనాల్లో తేలింది.

విటమిన్-ఈ అధికంగా ఉండే ఆహారాలు: పొద్దుతిరుగుడు విత్తనాలు, నూనె. గింజలు. మొక్కజొన్న నూనె. పాలకూర. బ్రోకలీ. కివి. మామిడి.

# వర్షాకాలంలో కేశాల సంరక్షణ ఎలా, మీ కోసం సులభమైన చిట్కాలు


ధృఢమైన, నిగనిగలాడే కేశాలు ఉండాలనేది ప్రతి అమ్మాయి కోరిక. ఎందుకంటే అందమైన కేశాలు అమ్మాయి అందాన్ని ద్విగుణీకృతం చేస్తాయి. కానీ వర్షాకాలంలో కేశాల సంరక్షణ ఎలా అనేది సమస్యగా మారుతుంటుంది. ఈ క్రమంలో మీ కోసం కొన్ని టిప్స్..

అమ్మాయిలకు అందం పెంచేది అందమైన కేశాలే. కానీ వర్షాకాలంలో తరచూ కేశాలకు సంబంధించిన సమస్యలు ఎదురౌతుంటాయి. జుట్టు రాలడం, డ్రైగా ఉండటం, నిర్జీవంగా ఉండటం వంటివి ప్రధాన సమస్యలు. జుట్టు ఆరోగ్యంగా లేనప్పుడే ఇలాంటి సమస్యలు కన్పిస్తాయి. ఆధునిక బిజీ ప్రపంచంలో జీవనశైలి, దుమ్ము, ధూళికి ఎక్స్‌పోజ్ అవడం వల్ల జుట్టుకు సంబంధించిన ఈ సమస్యలు తలెత్తుతుంటాయి.

కేశాలకు సంబంధించి ప్రధాన సమస్య నిర్జీవంగా ఉండటం. కేశాల్ని హైడ్రేట్‌గా ఉంచేందుకు కొబ్బరి నూనె తప్పకుండా రాయాలి. రాత్రంతా జుట్టుకు కొబ్బరి నూనె పట్టించి..ఉదయం మైల్డ్ షాంపూతో స్నానం చేస్తే మంచి ఫలితాలుంటాయి. ఇలా చేయడం వల్ల హెయిర్ ఫాలిక్యుల్స్ ఆరోగ్యంగా ఉంటాయి. ఫలితంగా కేశాలు దట్టంగా పటిష్టంగా ఉంటాయి.

ప్రతి మూడు నెలలకోసారి ట్రిమ్మింగ్

కేశాలు ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి మూడు నెలలకోసారి ట్రిమ్ చేయాలి. దీనికోసం స్ప్లిట్ ఎండ్స్ కట్ చేస్తుంటే మరింత బలంగా మారతాయి. తరచూ హెయిర్ ట్రిమ్మింగ్ చేయడం వల్ల కేశాల వాల్యూమ్ పెరుగుతుంది. బయటకు వెళ్లేటప్పుడు ఎండ, వాన, వేడికి ఎక్స్‌పోజ్ కాకుండా కేశాల్ని కవర్ చేసుకోవాలి.



స్టాల్, క్యాప్ లేదా టవల్‌తో కవర్ చేయవచ్చు. ముఖ్యంగా ఎండకు ఎక్స్‌పోజ్ కాకుండా చూసుకోవాలి. సీజన్ ఏదైనా సరే..షాంపూ వాడిన తరువాతే కండీషనర్ వాడాలనేది గుర్తుంచుకోవాలి. ఇలా చేయడం వల్ల కేశాల్లో డ్రైనెస్ తగ్గి..హైడ్రేట్‌గా ఉంటాయి.

# గాలిలో దీపంలా ఆడపిల్లల ప్రాణాలు!



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో మహిళలపై అత్యాచారాలు, దాడులు, హత్యలు, ప్రమాదకరస్థాయికి చేరాయని, ఆడపిల్లల ప్రాణాలు గాలిలో దీపంలా ఉన్నాయని వైయస్సార్‌సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి ఆక్షేపించారు. రాష్ట్రంలో అసలు ప్రభుత్వం, సీఎం ఉన్నారా? అని ఆమె మండిపడ్డారు. వరసగా అత్యాచార ఘటనలు, దారుణహత్యలు జరుగుతున్నా హోం మంత్రి కానీ, ఆడపిల్లల రక్షణకు కంకణం కట్టుకున్నానని ప్రకటించిన డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ కానీ స్పందించడం లేదని దుయ్యబట్టారు. నాలుగు నెలలకే మహిళల రక్షణను గాలికి వదిలేశారన్న ఎమ్మెల్సీ, దిశ యాప్ ఉండి ఉంటే బద్వేల్‌లో దారుణహత్యకు గురైన బాలిక బ్రతికి ఉండేదని చెప్పారు. ప్రభుత్వం ఇప్పటికైనా కేంద్రంపై ఒత్తిడి చేసి, దిశ చట్టాన్ని ఆమోదింపచేసి, అమలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. రాష్ట్రంలో మహిళల భద్రతకు విఘాతం కలిగితే ఊర్కోబోమన్న వరుదు కళ్యాణి.. ప్రజలు, మహిళలతో పోరాడతామని ప్రకటించారు.

రాష్ట్రంలో అసలు ఆడపిల్లలు బ్రతకాలా? వద్దా? అన్న సందేహం కలుగుతోందని, అందుకు టీడీపీ కూటమి నాలుగు నెలల దారుణ పాలనలో చోటు చేసుకున్న అనేక ఘటనలు కారణమని వైయస్సార్‌సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు చెప్పారు. హోమ్ మంత్రి అనిత సొంత నియోజకవర్గంలో ఇద్దరు మహిళలకు బట్టలుడదీసి కొట్టినా స్పందించ లేదని, పక్క నియోజకవర్గంలో బాలిక అదృశ్యమైనా పట్టించుకోలేదని, కనీసం ఆ కుటుంబాన్ని పరామర్శించలేదని గుర్తు చేశారు. మాఫియాలా మారి ఎక్కడికక్కడ ఇసుక, మద్యం ద్వారా దోచుకోవడం తప్ప మహిళలు రక్షణ ప్రభుత్వానికి పట్టదా? అని నిలదీశారు.

ఎంతసేపూ జగన్‌గారిని విమర్శించడం, వెకిలిగా మాట్లాడడం తప్ప, హోం మంత్రి చేస్తోంది ఏమీ లేదని, వ్యిధి నిర్వహణలో ఆమె దారుణంగా విఫలమయ్యారని వరుదు కళ్యాణి తెలిపారు. గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజ్ వాష్‌రూమ్‌ల్లో హిడెన్ కెమెరాలతో 300 మంది విద్యార్థినిలు ఆందోళన చేసినా పట్టించుకోలేదని, నంద్యాల జిల్లా మచ్చుమర్రిలో అదృశ్యమైన బాలిక మృతదేహం ఇప్పటికీ దొరకలేదని, గుర్తు చేశారు. అసలు తాము మహిళలకు రక్షణ కల్పించగలమా? లేదా? అన్నది కూటమి ప్రభుత్వం తేల్చి చెప్పాలని వరుదు కళ్యాణి కోరారు. వీకెండ్ అయితే చాలు సీఎం, డిప్యూటీ సీఎం విశ్రాంతి కోసం పక్క రాష్ట్రానికి వెళ్లిపోతారని, ఇక్కడ ఏం జరిగినా పట్టించుకోరని దుయ్యబట్టారు.

గత ప్రభుత్వ హయాంలో మహిళలు, బాలికల రక్షణ కోసం దిశ యాప్ రూపొందించడమే కాకుండా, ప్రత్యేకంగా 12 దిశ పోలీస్ స్టేషన్లు, 12 మహిళా కోర్టులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, దిశ పోలీసులకు 900 బైక్‌లు, 168 బొలెరో వాహనాలతో ఒక వ్యవస్థ ఏర్పాటు చేశారని వరుదు కళ్యాణి గుర్తు చేశారు. 12 దిశ పోలీస్‌స్టేషన్లలో డీఎస్పీ స్థాయి అధికారులను నియమించారని తెలిపారు. దీంతో ఎంతో మంది ఆడపిల్లలను ఆపద నుంచి కాపాడడం జరిగిందన్న ఆమె, కూటమి ప్రభుత్వంలో చివరకు ఒక సీఐ తల్లికి కూడా రక్షణ లేదని గుర్తు చేశారు.

# రాజీ లేని విప్లవ యోధుడు గద్దర్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విప్లవ ఉద్యమంలో రాజీ లేని పోరాటం చేసిన గద్దర్ ను అభ్యుదయ వాదులు ఎప్పటికీ గుర్తు పెట్టుకుంటారని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ఆంధ్ర విశ్వ కళాపరిషత్ బహుజన కళామండలి ఆధ్వర్యంలో ఆంధ్ర విశ్వ విద్యాలయం టీ.ఎల్.ఎన్. సభా హాల్ లో ఆదివారం జరిగిన "ప్రజా యుద్ధనౌక గద్దర్ యాదిలో" కార్యక్రమంలో అయన పాల్గొన్నారు. గద్దర్ పాటల శైలి జన బాహుళ్యానికి ఎంతో చేరువైందని పేర్కొన్నారు. జీవితమంతా సమాజహితాన్ని కోరుకున్న గద్దర్ ను ఆదర్శంగా తీసుకుని అనేకమంది అభినవ గద్దర్ లు వచ్చారన్నారు. గద్దర్ అడుగుజాడల్లో నడుస్తున్న దేవీశ్రీ వంటి కొత్త తరాన్ని ప్రోత్సహిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ నరసింహారావు, జాన్, ప్రేమానందం, ఎన్.విజయ్ మోహన్, గద్దర్ కుమార్తె వెన్నెల, టి.షారోన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఎన్ఎంయు తో డిపిటివో చర్చలు సఫలం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోషియేషన్ జిల్లా కమిటీతో విశాఖ జిల్లా నూతన డిపిటివో గా భాద్యతలు స్వీకరించిన ఎ. అప్పల నాయుడు జరిపిన సుదీర్ఘ చర్చలు ఫలించాయి. సమస్యలపై సానుకూలంగా స్పందించి పరిష్కారానికి హామీ ఇవ్వడం తో ఎన్ఎంయు నాయకులు హర్షం వ్యక్తం చేశారు.సుదీర్ఘంగా జిల్లాలో గత డిపిటివో ఎ.అప్పలరాజు భాద్యతలు చేపట్టినప్పటి నుండి పేరుకు పోయిన అపరిష్కృత వల్ల కార్మికుల్లో ఆందోళనలు పెరగడం ఆమేరకు నిత్యం జిల్లాలో ఉద్యోగులు డిపిటివో వైఖరితో అసహనంగా విధులు నిర్వహిస్తూ ఇబ్బందులు పడటం అందరికీ తెలిసిన విషయమే.చర్చల అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షులు పి.వి.రమణారెడ్డి నిమ్మరసం ఇచ్చి గత నలభై అయిదురోజులుగా జరుగుతున్న నిరాహారదీక్షలు నేటితో విరమింపజేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు పి.వి.రమణారెడ్డి మాట్లాడుతూ గత డిపిటివో చర్యల వల్ల విశాఖ జిల్లా ఆర్టీసీ లో 23 వ స్థానం లోకి వెళ్లిపోయిందని అనేక షెడ్యూల్స్ రద్దు చేసి ప్రయాణికులకు ఆర్టీసీని దూరం చేసారని అన్నారు.ఎంతసేపు కండక్టర్ డ్రైవర్లను దొంగలగా పై అధికారులకు చెబుతూ ఉద్యోగుల్లో మానసిక స్థైర్యాన్ని పోగొట్టి నిత్యం ఉద్యోగుల్లో అలజడి సృష్టిస్తూ ఆందోళనలకు గురిచేసేవారని అన్నారు. ఒక మహిళా ఉద్యోగి దాదాపు నాలుగు గంటల వరకు ఓపికతో విధి నిర్వహణ చేస్తూ విశాఖ రైల్వే స్టేషన్ వద్ద అందరు ప్రయాణికులు దిగిపోయిన తర్వాత బస్సు పక్కకు ఆపి పబ్లిక్ టాయిలెట్ కి వెళ్లి ఒక నిమిషంలో తిరిగి వస్తే అక్కడ ఆపినందుకు ఫైన్ వేయించిన ఇలాంటి అధికారిని ఎక్కడ చూడలేదని అన్నారు. అంతేకాకుండా క్రింది అధికారులకు స్వయం ప్రతిపత్తి లేకుండా అన్ని విషయాలలోను కల్పించుకుంటూ వారి విధులను ఆటంక పరిచేవారని చాలా మంది అధికారులు సైతం డిపిటివో మారడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.గత డిపిటివో చర్యల వల్ల విశాఖ జిల్లాలో కాంప్లెక్సు చుట్టూ హైదరాబాద్,చెన్నై, బెంగుళూరు,తిరుపతి,ఇచ్ఛాపురం వంటి ప్రైవేట్ అక్రమ రవాణా విచ్చలవిడిగా జరిగేదని దానిలో ఆంతర్యం ఏమిటో తెలియదని అన్నారు.అలాగే చాలా సిటీ బస్సులు రద్దు చేయడం వల్ల అన్ని డిపోలు రాష్ట్రంలో చివరి స్థానాల్లోకి వచ్చాయన్నారు.ఇప్పుడు ఈయన హెడ్ ఆఫీస్ ఇడి ఆపరేషన్స్ గా వెళ్ళడం వల్ల మిగతా జిల్లాలు కూడా నష్ట పోయే ప్రమాదం ఉంటుందని అన్నారు. గతంలో ఆర్టీసీ అధికారులు ఉద్యోగులుతో మమేకమై పనిచేసేవారని మంచి ఫలితాలు వచ్చేవని అన్నారు. అనంతరం వాల్తేర్ డిపో కార్యదర్శి ఉద్యమం లో సహకరించిన అందరికీ కృత్ఞతలు తెలిపారు ఈ కార్యక్ర మంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసరాజు, రాష్ట్ర కోశాధికారి పి.వి.వి.మోహన్,జిల్లా కార్యదర్శి నీలకంఠం, డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు వి.యస్. ఆర్.మూర్తి, ఎ.కె.శివాజీ,గాజువాక కార్యదర్శి శంకరరావు జిల్లా ఛైర్మన్ ప్రాన్, మద్దిల పాలెం అధ్యక్ష కార్యదర్శులు చిన్నా ఈశ్వర రావు, కె యస్. యన్ మూర్తి అధిక సంఖ్యలో మహిళలు ఉద్యోగులు పాల్గొన్నారు.చర్చల సఫలంపై ఉద్యోగులు ఆనందం వ్యక్తం చేశారు.

# ఆధునిక తెలుగు పాటలో గద్దర్ కు ఒక ప్రత్యేకస్థానం గద్దర్ వెన్నెల



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** గద్దర్ లాంటి కళాకారులు, సంస్కృతి ప్రదర్శన వల్లనే విప్లవం పట్ల నాకున్న నమ్మకం నానాటికి బలపడుతున్నదని శ్రీ శ్రీ మాటల్లో గద్దర్ పాటకున్న ఔన్నత్యం తేటతెల్లమవుతుంది అడవిలో వెన్నెలమ్మ ఆకుని ముద్దాడుతున్నట్టుగా గద్దర్ గొంతును పాటమ్మ ముద్దాడిందని బహుజన యుద్ధనౌక, ప్రజా యుద్ధనౌక గద్దర్ కుమార్తె శ్రీమతి వెన్నెల అన్నారు ఈ సందర్భంగా విశాఖపట్నం ద్వారకా నగర్ పౌర గ్రంథాలయంలో గద్దర్ అన్న యాదిలో కళాకారులు, కళా సంస్థలు, మేధావులు, విద్యార్థినీ విద్యార్థులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్న ఈ కార్యక్రమం రసవత్తరంగా సాగింది ఈ సందర్భంగా శ్రీమతి వెన్నెల మాట్లాడుతూ గద్దర్ పాటకున్న శక్తి అంతా ఇంతా కాదని ప్రభుత్వాలనే గడగడలాడించిన చరిత్ర గద్దర్ పాటకి ఉందని అన్నారు సామాన్య పేద మధ్యతరగతి వర్గాల కోసం అనేకమైన పాటల రాస్తూ ఈ సమాజంలో తను జీవించినంత కాలం పాట కోసమే బ్రతికాడని అన్నారు ఆయన రాసిన పాటలు అనేక ఉద్యమాలకు ఊపిరి పోసిందని అటువంటి గొప్ప వ్యక్తిని మనం మననం చేసుకోవడంలో కళాకారులు ఎప్పుడు ముందే ఉంటారని అన్నారు ఈ సందర్భంగా అనేక మంది కళాకారులు ఆటపాటలతో పౌర గ్రంథాలయములో కదం తొక్కారు గద్దర్ రాసినటువంటి అనేకమైన పాటలు ఆడి పాడి ఆలోచింపజేశారు ప్రజాగాయకుడు మజ్జి దేవిశ్రీ బహుజన యుద్ధనౌక గద్దరూ వారి పాట వింటే మరుగుతుంది నెత్తురు శ్రమజీవుల పాట కోసమే పుట్టిన మాస్టారు నిరంతరం పాట ప్రవాహంలా ఆలపిస్తారు అనే పాట జనాలను ఎంతో ఆలోచింపజేసింది పాటల తూట ఉదయ్ భాస్కర్ గద్దర్ పోరాట స్ఫూర్తిని గద్దర్ సాహిత్యాన్ని గద్దర్ పాటని గుర్తుచేస్తూ పాడే విధానం కంటనీరు తెప్పించాయి బానిసలారా లెండి రా.. ఈ బానిస బతుకులు వద్దురా.. అనే పాట అందర్నీ ఆకట్టుకుంది ప్రజా గాయని సత్యా మూగబోయిన గొంతులో రాగం ఎవరు తీసేదరు జీరా బోయిన గొంతులో జీవము ఎవరి పోసేదరో అనే పాట గద్దర్ చనిపోక ముందు రాసుకున్న పాట అత్యంత అద్భుతంగా ఆలపించారు మొదట నుండి చివరి వరకు కార్యక్రమం అత్యంత రసవత్తరంగా సాగింది ఉత్తరాంధ్రకు చెందిన అనేకమంది మేధావులు ఉద్యమ సంస్థలు కళా సంస్థలు విద్యార్థినీ విద్యార్థులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు డాక్టర్ అర్జున మాటూరి శ్రీనివాస్ గంటా మోహన్ రావు సినీ దర్శకులు సత్యారెడ్డి వంగపండు దుష్యంత్ ఆవాల రమేష్ బొడ్డు కళ్యాణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ను సందర్శించిన నీల బాబు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 84వ వార్డు పరిధిలోని కొత్తూరు నర్సింగరావుపేట లో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్, అంగన్వాడి సెంటర్ లను 84 వ వార్డు తెలుగు దేశం పార్టీ ఇన్చార్జి మాదంశెట్టి నీల బాబు సందర్శించి అక్కడ డాక్టర్లు సిబ్బంది, అంగన్వాడి టీచర్లు సిబ్బంది తో వారి పనితీరు విధులకు సిబ్బంది సకాలంలో వస్తున్నారా లేదా ఆరా తీశారు. అనారోగ్య సమస్యలపై వచ్చే రోగులపట్ల మర్యాదపూర్వకంగా ఉండాలని వారిని అన్ని రకాలుగా ఆదు కోవాలని డాక్టర్లకి సిబ్బందికి సూచనలు చేశారు. అలాగే అంగన్వాడి స్కూల్లో విద్యార్థులు ఎంతమంది ఉన్నారు రోజు వస్తున్నారా లేదా సిబ్బందిని అడిగే తెలుసుకున్నారు. ప్రభుత్వపరంగా సౌకర్యాలు అందుతున్నాయా లేదా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకువస్తే సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని మీకు అందుబాటులో ఉంటానని నీలబాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కసిరెడ్డి సత్యనారాయణ చూచుకొండ రమణ జి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# 8,85,56,75,90,000.00/- విలువైన ఆస్తులు కలిగిన రతన్ టాటా చివరి మాటలు

వ్యాపార రంగంలో విజయ శిఖరాలకు చేరుకున్నాను. ఇతరుల దృష్టిలో నా జీవితం ఒక విజయం. అయితే, నాకు పని తప్ప సంతోషం లేదు. డబ్బు అనేది నేను ఉపయోగించే సత్యం.

ఈ తరుణంలో, హాస్పిటల్ బెడ్‌పై పడుకుని, నా జీవితమంతా గుర్తుచేసుకుంటూ, నేను గర్వంగా ఉన్న గుర్తింపు మరియు డబ్బు మరణం ముందు అబద్ధం మరియు విలువ లేకుండా పోయిందని నేను గ్రహించాను.

మీరు మీ కారును నడపడానికి లేదా డబ్బు సంపాదించడానికి ఒకరిని నియమించుకోవచ్చు. కానీ, బాధపడి చనిపోయే వ్యక్తిని నియమించుకోలేవు.

పోయిన మెటీరియల్ వస్తువులు దొరకవచ్చు. కానీ పోగొట్టుకున్నప్పుడు ఎప్పటికీ దొరకని విషయం ఒకటి ఉంది - అదే "జీవితం".

జీవితంలో మనం ఏ దశలో ఉన్నా, కాలంతో పాటు గుండె ఆగిపోయే రోజుని ఎదుర్కోవలసి వస్తుంది.

మీ కుటుంబాన్ని, జీవిత భాగస్వామిని మరియు స్నేహితులను ప్రేమించండి...?? వారితో మంచిగా ప్రవర్తించండి, వారిని మోసం చేయకండి, ఎప్పుడూ నిజాయితీగా లేదా నమ్మకద్రోహంగా ఉండకండి.

మనం పెద్దయ్యాక మరియు జ్ఞానవంతులయ్యే కొద్దీ, రూ. 300 లేదా రూ. 3000 లేదా రూ. 2-4 లక్షల విలువైన వాచ్‌ని ధరించడం - ప్రతిదీ ఒకే సమయాన్ని ప్రతిబింబిస్తుందని మనం క్రమంగా గ్రహిస్తాము.

మన దగ్గర రూ. 100 లేదా రూ. 500 పర్సు ఉన్నా - లోపల అంతా ఒకటే.

మనం రూ.5 లక్షల కారు నడిపినా, రూ.50 లక్షల విలువైన కారు నడిపినా. మార్గం మరియు దూరం ఒకే విధంగా ఉంటాయి మరియు మేము ఒకే గమ్యాన్ని చేరుకుంటాము.

మనం నివసించే ఇల్లు 300 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్నా, 3000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్నా - ఒంటరితనం అన్ని చోట్లా ఒకేలా ఉంటుంది.

మీ నిజమైన అంతర్గత ఆనందం ఈ ప్రపంచంలోని భౌతిక వస్తువుల నుండి రాదు అని మీరు గ్రహిస్తారు.

మీరు ఫస్ట్ క్లాస్‌లో ప్రయాణించినా, ఎకానమీ క్లాస్‌లో ప్రయాణించినా, విమానం కిందకు దిగితే దానితో పాటు మీరు కూడా కిందకు దిగుతారు.

కాబట్టి.. మీకు స్నేహితులు, సోదరులు మరియు సోదరీమణులు ఉన్నారని నేను ఆశిస్తున్నాను, మీరు వారితో మాట్లాడతారు, నవ్వుతారు, పాడతారు, ఆనందం మరియు దుఃఖం గురించి మాట్లాడతారు, అది నిజమైన ఆనందం!

**కాదనలేని జీవిత సత్యం:**

ధనవంతులు కావడానికి మీ పిల్లలకు చదువు చెప్పకండి. సంతోషంగా ఉండడం నేర్పండి. వారు పెద్దయ్యాక వస్తువుల విలువ, ఖర్చు కాదు.

**జీవితం అంటే ఏమిటి?**

జీవితాన్ని బాగా అర్థం చేసుకోవడానికి మూడు ప్రదేశాలు ఉన్నాయి:

ఆసుపత్రి,

జైలు,

శ్మశానవాటిక.

ఆరోగ్యం కంటే మెరుగైనది ఏదీ లేదని ఆసుపత్రిలో మీరు అర్థం చేసుకుంటారు.

స్వేచ్ఛ ఎంత విలువైనదో జైల్లో చూస్తారు.

మరియు శ్మశానవాటికలో జీవితం ఏమీ లేదని మీరు గ్రహిస్తారు.

నేడు మనం నడిచే భూమి రేపు మనది కాదు.

ఇక నుండి మర్యాదగా ప్రవర్తిద్దాం మరియు మనకు లభించినందుకు మన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలుపుదాం.

మీరు ఈ సందేశాన్ని వేరొకరితో పంచుకోగలరా? మరియు నేను నా తల్లిదండ్రులు, సోదరులు, సోదరీమణులు, నా బంధువులు, పొరుగువారు, స్నేహితులు, కుటుంబం, నా సమాజం, నా దేశం అందరినీ ప్రేమిస్తున్నాను.

అందరూ ఆశీర్వదించబడాలి.

అందరూ బాగుండాలి.

## కోరిబిల్లి పరమేష్ (పరి) ను సత్కరించిన వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక వై ఎం వి ఏ గ్రంధి సత్యనారాయణమూర్తి మెమోరియల్ హాల్ నందు వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ వారి ఆధ్వర్యంలో అనకాపల్లిలో అత్యధికంగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసినందుకు గాను సర్వేజనా ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు కోరిబిల్లి పరమేష్ (పరి) గత 14 సంవత్సరాలగా బ్లడ్ డొనేషన్ క్యాంప్స్ లు అత్యధికంగా నిర్వహించినందుకు అభినందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్.రవిచంద్రన్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్, వై నర్సింగరావు గవర్నర్, కొల్లూరు కామరాజు వైస్ ప్రెసిడెంట్, కె పి వి ఎన్ రామలింగస్వామి రీజియన్ ఛైర్పర్సన్, కడిమిశెట్టి జ్యోతి, టీవీఏన్ చేతులు మీదుగా సీల్డ్ ఇచ్చి. కండువా. సాలువ వేసి సన్మానం చేశారు. ఈ కార్యక్రమం అయ్యప్ప ,రవికుమార్, ప్రసాద్ ,నాగిని దేవి. సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గుడివాడ, ఎస్‌పిఎస్ మున్సిపల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన రాష్ట్రస్థాయి జూనియర్ ఖో-ఖో



ఉమ్మడి కృష్ణ జిల్లా ఖో-ఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో గుడివాడ, ఎస్‌పిఎస్ మున్సిపల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన రాష్ట్రస్థాయి జూనియర్ ఖో-ఖో లో తిరువురు మండలం, మల్లెల, శ్రీ నన్నక నరేంద్ర ధన లక్ష్మి మోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థులు గొట్టం ఉమ, గుంజి వెంకటేశ్వరావు, పల్లపు జస్వంత్ లు ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయులు వేముల శ్రీధర్ తెలియజేశారు. ఈరోజు పాఠశాల లో జరిగిన కార్యక్రమంలో తిరువూరు మండల విద్యాశాఖ అధికారి-1 ఎ.శ్యామ్ సుందర్ గారు పాఠశాలకు ప్రత్యేకంగా విచ్చేసి క్రీడాకారులను, శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయుడు ఎస్.కృష్ణ ప్రసాద్ గారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## డా. పి. కె. జయలక్ష్మి కి మహాదేవి వర్మ శిఖర్ సమ్మాన్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** హిందీ భాష మరియు సాహిత్య అభ్యున్నతిలో విలువైన సేవలందిస్తున్న విశాఖపట్నం సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాల ద్వితీయ భాషా విభాగ అధ్యక్షులు డా. పి. కె. జయలక్ష్మిని మహాదేవి వర్మ శిఖర్ సమ్మాన్ తో సత్కరించడం తమకు గర్వకారణం గా పేర్కొన్నారు.ఆంధ్రా యూనివర్సిటీ హిందీ భవన్‌లో హిందీ సాహిత్య పరిషద్ అధ్వర్యంలో "హిందీ భాష మరియు సాహిత్యం: ఒక చర్చ" అనే అంశంపై ఏర్పాటైన రెండు రోజుల అఖిల భారత సెమినార్ సందర్భంగా ముఖ్య అతిథిఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఇన్ ఛార్జి హిందీ విభాగం అధిపతి ప్రొఫెసర్ ఎ. నరసింహారావు చేతుల మీదుగాడా. పి. కె. జయలక్ష్మికి అవార్డ్ అందజేసారు. ఆంధ్రప్రదేశ్‌కి చెందిన హిందీ కవులని, ప్రచారకులని సన్మానించినట్లు ఆచార్య విజయ భారతి తెలిపారు.

## కుక్కల నాగేశ్వరరావు చిత్ర పటానికి పూల మాల వేసి శ్రద్ధాంజలి ఘటించిన తిరువూరు వైసీపీ ఇంచార్జ్ నల్లగట్ల స్వామి దాస్



**ఎన్టీఆర్ జిల్లా:** కొండూరు మండలం మాధవరం గ్రామ వాస్తవ్యులు కుక్కల వైకుంఠరావు తండ్రి కుక్కల నాగేశ్వరరావు ఇటీవల మృతి చెందటం తో ఈరోజు ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి శ్రద్ధాంజలి ఘటించిన తిరువూరు వైసీపీ ఇంచార్జ్ నల్లగట్ల స్వామి దాస్.

ఈ కార్యక్రమం లో ఏ కొండూరు వైసీపీ సీనియర్ నాయకులు నరెడ్ల వీరారెడ్డి , జడ్పీటీసీ భూక్యా గనియా , ఎంపీపీ కాలసాని చెన్నారావు (రాడ్డు) కోడూరు సర్పంచ్ తేల్లూరి సురేష్ , పోలిశెట్టిపాడు సర్పంచ్ బొల్లెపోగు చిట్టిబాబు, వైసీపీ నాయకులు వెలుగులేటి కేసిబాబు , వెలుగులేటి రవి బాబు , ఆకుల శ్రీనివాసరావు , జోజి, మారెపోగు మహేష్, తుమ్మూరు వెంకటేశ్వరరెడ్డి , యరదేశీ రామారావు , మంతెన రాజా మంతెన మారయ్య , మంతెన రమేష్ , రేజా, తదితరులు పాల్గొన్నారు.

## సాయి నగర్ కాలనీ ప్రజల ఇబ్బందులను పరిష్కరించండి... కృష్ణం నాయుడు



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 79 వ వార్డు దేశపాత్రునిపాలెం పరిధిలో ఉన్న సాయి నగర్ కాలనీ ప్రజల యొక్క ఇబ్బందులను పరిష్కరించండి అంటూ. ఉత్తరాంధ్ర బిసి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు కే కృష్ణం నాయుడు కోరుచున్నారు. సాధారణంగా ప్రజలు తిరగడానికి గాని, వాహనాలు తిరగడానికి గాని, చాలా ఇబ్బంది పడుతుంటారు, అటువంటిది ఈమధ్య కురుస్తున్న భారీ వర్షాలకు ఆ ప్రాంతానికి సంబంధించిన వీధిలు చెరువులుగా తయారవుతున్నాయి,అక్కడ ఇండ్లన్నీ వర్షం నీటితో పూర్తిగా మునిగి జలమయం అవుతున్నాయి,ఆ ప్రాంత ప్రజలు పొట్టకూటి కోసం పరిశ్రమలకు వెళ్లడానికి గాని, పిల్లలు స్కూల్ కి వెళ్లడానికి గాని, నిత్యవసర సరుకులు తెచ్చుకోవడానికి గాని,చాలా ఇబ్బంది పడుతున్నారు. యువతి యువకులు జ్వరాల బారిన పడుతున్నారు. ఉమ్మడి కూటమి ప్రభుత్వ పాలకులు వెంటనే చర్యలు తీసుకుని, అక్కడ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కృష్ణంనాయుడు కోరారు.

### నేడు విమ్స్ లో రొమ్ము క్యాన్సర్ పై వైద్య శిబిరం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రొమ్ము క్యాన్సర్ అవగాహన మాసం పురస్కరించుకొని విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ నందు మంగళవారం రొమ్ము క్యాన్సర్ పై వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు డైరెక్టర్ డాక్టర్ కె. రాంబాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరం నందు న రొమ్ము క్యాన్సర్ నిర్ధారించే వైద్య పరీక్షలను నిర్వహించడం జరుగుతుందన్నారు. అవసరమైన వారికి ఉచితంగా బ్రెస్ట్ అల్ట్రా సౌండ్, బయాప్సీ వైద్య పరీక్షలు చేయటంతో పాటు మందులు కూడా ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. విమ్స్ ఆస్పత్రి నందు మంగళ వారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 వరకు ఓపి బ్లాక్ నందు ఈ వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు ఈ సదవకాశాన్ని వినియోగించుకొని క్యాన్సర్ పై తమకు ఉన్న అపోహలను పోగొట్టుకోవాలని కోరారు.

## ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల ఫీజు చెల్లింపులు ప్రారంభం



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జూనియర్ కాలేజీల్లో 2024-25 విద్యాసంవత్సరానికి ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు అక్టోబరు 21 నుంచి నవంబరు 11 వరకు ఫీజు చెల్లించేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి కృతికా శుక్లా ఆదేశాలు జారీ చేశారు. రూ.100 ఆలస్య రుసుముతో నవంబరు 12 నుంచి 20 వరకు ఫీజు చెల్లించొచ్చని తెలిపారు. మొదటి లేదా రెండో ఏడాది చదివే విద్యార్థులు జనరల్ థియరీ సబ్జెక్టులకు రూ. 600, సెకండ్ ఇయర్ ప్రాక్టికల్ పరీక్షలకు రూ. 275, బ్రిడ్జి కోర్సు సబ్జెక్టులకు రూ. 165 చొప్పున ఫీజు చెల్లించాలని వెల్లడించారు. మొదటి, రెండో ఏడాదికి కలిపి థియరీ పరీక్షలకు రూ. 1200 చెల్లించాలని ఆమె సూచించారు. హాజరు మినహాయింపు కోరేవారు ప్రైవేటు అభ్యర్థులుగా పరీక్షలు రాసేందుకు అవకాశం ఉంటుందని, వీరు నవంబరు 15వ తేదీలోపు రూ. 1500 ఫీజు చెల్లించాలని పేర్కొన్నారు.

**'ఏపీ కానిస్టేబుళ్ల నియామక ప్రక్రియ త్వరలో పునఃప్రారంభిస్తాం' డీజీపీ ద్వారకా తిరుమలరావు**

ఆంధ్రప్రదేశ్ పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమానికి డీజీపీ సీహెచ్ ద్వారకా తిరుమలరావు హాజరయ్యారు. మంగళగిరిలోని రాష్ట్ర పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. 'రాష్ట్రంలో 6 వేలకు పైగా కానిస్టేబుల్ ఉద్యోగాల నియామక ప్రక్రియ గత కొంతకాలంగా నిలిచిపోయింది. దీనిపై న్యాయసలహా తీసుకుని త్వరలోనే ఈ ప్రక్రియను పునఃప్రారంభిస్తాం. దేహదారుఢ్య, శారీరక సామర్థ్య, తుది రాతపరీక్షల నిర్వహణకు సంబంధించిన ఎంపిక ప్రక్రియను మొత్తం 180 రోజుల్లోగా పూర్తి చేసేలా లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇవి కాకుండా మిగతా ఖాళీల భర్తీకి కూడా త్వరలోనే చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

**అక్టోబర్ 23 నుంచి డీఈఈసెట్ వెబ్ ఆప్షన్లు ప్రారంభం**

తెలంగాణ రాష్ట్రంలో డీఎడ్ కోర్సుల్లో చేరేందుకు అక్టోబర్ 23 నుంచి 26వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవాలని డీఈఈసెట్ ప్రవేశాల కన్వీనర్ శ్రీనివాసాచారి ఓ ప్రకటనలో తెలిపారు. అక్టోబర్ 30న వీరికి సీట్లు కేటాయిస్తామన్నారు. అగ్నిమాపక శాఖ ఎన్‌వోసీ సమర్పించని 7 ప్రైవేట్ డీఈడీ కాలేజీలకు ఎస్‌సీఈఆర్‌టీ అధికారులు ఈ విద్యాసంవత్సరం అనుమతి నిరాకరించినట్లు ఆయన తెలిపారు.

## అంటార్కిటిక్ ఖండంకు బయలుదేరు భారత శాస్త్రవేత్తల బృందానికి గిరిజన వ్యక్తి నాయకత్వం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** పర్యావరణ అధ్యయనం కొరకు అంటార్కిటిక్ ఖండంలో ప్రయాణిస్తున్న భారత శాస్త్ర వేత్తల బృందానికి నాయకత్వం వహిస్తున్న వ్యక్తి శ్రీ,పరదాని రమణ మూర్తి ఉక్కుర్భ గ్రామము,తడిగిరి పంచాయితీ, హుక్కుం పేట మండలమునకు చెందిన వ్యక్తి నిరు పేద కుటుంబం లో జన్మించి ఆంధ్ర విశ్వ విద్య కళాశాలలో మాస్టర్ డిగ్రీ బయో ఫిజిక్స్ కోర్సు పూర్తి చేసి భారతీయ భూ అయస్కాంత పరిశోధనా కేంద్రం విశాఖపట్నం లో శాస్త్రవేత్త గా విధులు నిర్వహిస్తూ ,ఈ సంవత్సరం 2024-25, అంటార్కిటిక్ ఖండమునకు బయలు దేరి శాస్త్రవేత్తల బృందానికి లీడర్ గా దరఖాస్తు చేసి, మినిస్టర్ ఆఫ్ హెల్త్ సైన్స్ డిల్లీలో నిర్వహించిన లీడర్ ఇంటర్వ్యూ లో సెలక్ట్ అయ్యి శాస్త్ర వేత్తల బృందానికి డిల్లి AIIMSలో మెడికల్ ఎగ్జామి నేషన్ పూర్తి చేయించి పిజికల్ ఎగ్జామికేశన్ కొరకు ITBP auli ఉత్తరాఖండ్ లో పూర్తి చేసి ఈ రోజు అంటార్కిటిక్ కు బయలు దేరుతున్నారు.

ఈ రోజు ఎంతో ప్రతిష్ఠత్మ స్వయం కృషితో అంచలంచెలుగా ఎదిగి నాయకత్వం వహించే స్థాయికి ఎదిగిన మన గిరిజన బిడ్డ కు కుట్టుంబ సభ్యులు ,స్నేహితులు,శుభాకాంక్షలు తెలియజేస్తునారు.

## గందర్బల్ ఉగ్రదాదిని ఖండించిన ఫరూక్ అబ్దుల్లా



జమ్మూకశ్మీర్‌లోని గందర్‌బల్‌లో జరిగిన ఉగ్రదాడి ఘటనను నేషనల్ కాన్ఫరెన్స్ చీఫ్ ఫరూక్ అబ్దుల్లా ఖండించారు. కశ్మీర్ పాకిస్థాన్‌గా మారదని, గౌరవంగా జీవిద్దామని ప్రకటించారు. గత 75 సంవత్సరాలుగా ఉగ్రవాదం లేని పాకిస్తాన్ ఏర్పరచ లేదు ఇక ఈరోజు ఎలా ఉగ్రవాదం లేని దేశంగా ఎలా ఏర్పడుతుందని ప్రశ్నించారు. అంతేకాదు ఆయన ఇంకా మాట్లాడుతూ.. మేము గౌరవంగా బతుకుతూ విజయం సాధించాలనుకుంటున్నాము. అది ఉగ్రవాదం వలన జరగదని.. ఇక నైనా ఉగ్రవాదాన్ని ఆపెయ్యాలని ఉగ్రవాదులకు సూచించారు.

ఉగ్రదాదులు అనేవి చాలా బాధాకరమైన విషయమని ఎన్‌సీ పార్టీ చీఫ్ ఫరూక్ అబ్దుల్లా అన్నారు. జీవనోపాధి కోసం ఇక్కడికి వచ్చిన చాలా మంది పేద కూలీలు ఈ క్రూరత్వంతో అమరులయ్యారు. అమాయకతులతో పాటు వైద్యుడు కూడా మరణించాడని.. ఆ డాక్టర్ ప్రజలకు వైద్య సేవలను అందించాడు. ఉగ్రాదాడిలో ఇప్పుడు మరణించాడు. ఇలా మనుషుల ప్రాణాలు తీయడం వలన ఉగ్రవాదులకు ఏమి దొరుకుతుంది..? కశ్మీర్ ను మరో పాకిస్తాన్ గా మార్చాలనుకుంటున్నారా.. అలా ఎన్నడూ జరగదని చెప్పారు ఫరూక్ అబ్దుల్లా.

ఇలా దాడులు చేయడం వల్ల ఏమి లాభం పొందుతారని పాకిస్థాన్‌ను ఇక్కడే సృష్టించాలని భావిస్తున్నారా? అని అన్నారు. ఈ వ్యవహారానికి ముగింపు పలకడానికి ప్రయత్నిస్తున్నాం, తద్వారా మేము ముందుకు సాగవచ్చు, తద్వారా మేము కష్టాల నుండి బయటపడవచ్చు. నిజంగా భారత్‌తో స్నేహం కావాలంటే ఇలాంటి ఉగ్రదాడులను ఆపండి అని పాకిస్థాన్ నేతలకు తాను చెప్పాలనుకుంటున్నానని అన్నారు ఫరూక్ అబ్దుల్లా.

కశ్మీర్ పాకిస్థాన్‌గా మారదని ఎన్‌సీ అధ్యక్షుడు అన్నారు. ఇలాంటి దాడులను ఆపవలసిన సమయం ఆసన్నమైంది. మిగిలిన పరిణామాలు చాలా తీవ్రంగా ఉంటాయి. పాకిస్తాన్ తో చర్చలు ఎలా జరుగుతాయని ప్రశ్నించారు.

**ఒమర్ అబ్దుల్లా ప్రభుత్వం ఏర్పాటు**

జమ్మూకశ్మీర్‌లోని గందర్‌బల్‌లోని గగాంగీర్ ప్రాంతంలో ఉగ్రదాడి జరిగింది. సొరంగంలో పనిచేస్తున్న కార్మికులను లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. ఈ దాడిలో ఆరుగురు కూలీలు మృతి చెందారు. ఓ వైద్యుడు కూడా ప్రాణాలు కోల్పోయాడు. తాజాగా జమ్మూకశ్మీర్‌లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ఒమర్ అబ్దుల్లా ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఈ దాడులతో మరోసారి అందరూ అలర్ట్ అయ్యారు. లోయలో జరిగిన ఈ దాడిని సీఎం ఒమర్ అబ్దుల్లా కూడా తీవ్రంగా ఖండించారు.

## అర్జీదారులతో అధికారులు నేరుగా మాట్లాడాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పి జి ఆర్ ఎస్) కార్యక్రమంలో సమస్యల పరిష్కారం కోరే అర్జీదారులతో అధికారులు నేరుగా మాట్లాడాలని జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణణ్ తెలిపారు. జిల్లాలో అర్జీల పరిష్కారం పరిస్థితిని జిల్లా కలెక్టరు సమీక్షించారు. అర్జీలను సకాలంలో పరిష్కరించాలన్నారు. అర్జీలు రీ ఓపెన్ కాకుండా అర్జీదారులతో మాట్లాడి వారు సంతృప్తిచెందే విధంగా పరిష్కారం చూపాలని తెలిపారు. సమస్య పరిష్కారం కాకపోతే అందుకు గల కారణాలను వివరించాలని తెలిపారు. అర్జీలపై తెలియజేసే సమాధానం విపులంగా, ఏస్థాయిలోను మరల వివరణ అవకాశం లేకుండా ఉండాలని తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టరు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టరుతో పాటు జాయింటు కలెక్టరు ఎం. జాహ్నవి, జిల్లా రెవిన్యూ అధికారి బి. దయానిధి, ఎస్డిసి సుబ్బలక్ష్మీ, హౌసింగు పిడి శ్రీనివాస్ ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఈ రోజు ప్రజలు వ్యక్తిగత, సామాజిక అంశాలపై 206 అర్జీలు అందజేసారు. రెవిన్యూశాఖకు సంబంధించి126, పంచాయతీ రాజ్ శాఖకు19 , పోలీసుశాఖకు 10, మునిసిపల్ శాఖకు 6,సర్వే శాఖకు 6, గ్రామీణాభివృద్ధికి 5, ప్రొహిబిషనుశాఖకు 4, ఇతర శాఖలకు 30 వినతులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు పక్కన పిచ్చి మొక్కలు తొలగింపు



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా పరవాడ మండలం, నాయుడుపాలెం పంచాయితీ, నాయుడుపాలెం గ్రామము నుండి, మెట్టపాలెం జంక్షన్ మీదగా కండి పల్లి పైడయ్య జంక్షన్, పల్లి వాణి కొంపలు మీదగా, హస్తినాపురం గ్రామం వరకు, కండిపల్లి పైడయ్య జంక్షన్ మీదగా గంగు నాయుడుపాలెం గ్రామం వరకు, నాయుడుపాలెం సర్పంచ్ వరలక్ష్మి సీతారామయ్య దంపతులు ఆధ్వర్యంలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను జెసిబి తో తొలగించారు.ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర బీసీ అధ్యక్షులు, కే కృష్ణం నాయుడు , కన్నూరు తాత బాబు , కొంౘ్రపు బుజ్జి, నాని, దేవుడు తదితరులు పాల్గొన్నారు.

## 31న శ్రీవారి ఆలయంలో దీపావళి ఆస్థానం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** తిరుమల శ్రీవారి ఆలయంలో ఈ నెల 31న దీపావళి ఆస్థానం నిర్వహించనున్నట్లు టీటీడీ వెల్లడించింది. ఉదయం 7 నుంచి 9 గంటల వరకు ఆస్థానం ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్ప స్వామి మాడ వీధుల్లో విహరించి భక్తులను కటాక్షించనున్నారు. దీపావళి ఆస్థానం కారణంగా ఆ రోజు తిరుప్పావడ, కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం సేవలను టీటీడీ రద్దు చేసింది.


## మరికొన్ని రోజుల్లో శబరిమలలో మండల పూజలు, అయ్యప్ప దర్శనాలు ప్రారంభం




మరికొన్ని రోజుల్లో శబరిమలలో మండల పూజలు, అయ్యప్ప దర్శనాలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలోనే ఆన్‌లైన్‌లో వర్చువల్ క్యూ దర్శనాల కోసం ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డు టికెట్లను విడుదల చేస్తోంది.అయితే స్పాట్ బుకింగ్ టికెట్లు కాకుండా మొత్తం ఆన్‌లైన్‌లోనే టికెట్లు ఇవ్వాలని ముందుగా నిర్ణయం తీసుకోవడంతో.. తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అయింది. దీంతో వెనక్కి తగ్గిన దేవస్థానం బోర్డు.. ఆన్‌లైన్ టికెట్లతోపాటు నడకదారిన వచ్చే భక్తులకు కూడా స్పాట్ బుకింగ్ టికెట్లు ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది.

ఇక రోజూ 80 వేల మందికి శబరిమల అయ్యప్ప దర్శనాలు కల్పించేందుకు.. ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డు అధికారులు ప్రయత్నాలు చేస్తుండగా.. ఇందులో నుంచే ఆన్‌లైన్, స్పాట్ బుకింగ్ టికెట్లను కేటాయించారు. అయితే అందులో రోజుకు 70 వేల టికెట్లను ఆన్‌లైన్‌లో, 10 వేల టికెట్లను స్పాట్ బుకింగ్ కింద జారీ చేయనున్నట్లు వెల్లడించారు.

## మునగ చెట్టు, ఆకుల ఆవశ్యకతను తెలుపుతూ పోస్టర్ ఆవిష్కరణ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మనుషుల ఆరోగ్యానికి దోహద పడుతూ.. ఎన్నో పోషక విలువలు కలిగిన మునగ చెట్టు, ఆకుల ఆవశ్యకతను తెలుపుతూ ఐసీడీఎస్ విభాగం ఆధ్వర్యంలో రూపొందించిన పోస్టర్ను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆవిష్కరించారు. సోమవారం కలెక్టరేట్ మీటింగు హాలులో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం సంబంధిత పోస్టర్ను జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్, ఆర్డీవో, డీఈవో, ఐసీడీఎస్ పీడీ జయదేవిలతో కలిసి ఆవిష్కరించారు. ఐసీడీఎస్ పీడీ మునగ చెట్టు, ఆకుల ద్వారా ఎన్నో ప్రయోజనాలు ఒనగూరుతున్నాయని పేర్కొన్నారు. ఐరన్, ప్రొటీన్, విటమిన్ -ఎ, సీ, ఈ, విటమిన్ - బీ1, బీ2, బీ3, బీ6 లభిస్తాయని తెలిపారు. వీటితో పాటు కాల్షియం, మెగ్నీషియం, ఫాస్ఫరస్ లభిస్తాయని ఆమె వివరించారు.

## 24న జడ్పీ సర్వసభ్య సమావేశానికి పక్కా నివేదికలతో రావాలి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఈ నెల 24వ తేదీన జరిగే జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశానికి అధికారులు పక్కా నివేదికలతో హాజరు కావాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ మీటింగు హాలులో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఈ మేరకు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గత సమావేశంలో ఆయా శాఖల పరిధిలో ప్రస్తావించిన అంశాలు, తీసుకున్న చర్యలపై పూర్తి స్థాయి నివేదిక సిద్ధం చేయాలని సూచించారు. గతంలో సభ్యులు లేవనెత్తిన ప్రజా సమస్యలపై చేపట్టిన చర్యలను క్షుణ్ణంగా వివరించాలని చెప్పారు. 24న జడ్పీ వేదికగా జరిగే సర్వసభ్య సమావేశంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు భాగస్వామ్యమై విజయవంతం చేయాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. కార్యక్రమ నిర్వహణకు పక్కా ఏర్పాట్లు చేయాలని జడ్పీ సీఈవోను ఆదేశించారు.

## పాఠశాలకు, దేవాలయాలకు దగ్గరగా మద్యం షాపులు అమ్మకాలకు అనుమతి ఇవ్వొద్దు : సిపిఐ



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రాష్టంలో కొత్తగా ఏర్పాటు చేసే మద్యం అమ్మకాలకు ప్రజలు వ్యతిరేకస్తున్న చోట్ల పాఠశాలలకు , కళాశాలలకు , విశ్వ విద్యాలయాలకు , దేవాలయాలకు దగ్గరగా అనుమతులు ఇవ్వ వద్దని సిపిఐ జిల్లా కార్యదర్శి కోరారు. సోమవారం పత్రికా ప్రకటన విడుదల చేసి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చెయ్యడానికి ప్రత్యామ్నాయ ఆదాయ వనరులు అన్వేషణ చెయ్యకుండా మద్యం మాత్రమే ఆదాయ వనరుగా చూడడం సరికాదని ఇప్పటికే పలు ప్రాంతాల్లో మద్యం షాపులు మా ప్రాంతంలో పెట్టవద్దని ఆందోళనలు నిర్వహిస్తున్న విషయం పరిగణలోకి తీసుకోని అ ప్రాంతాల్లో కూడా మద్యం షాపులు పెట్టవద్దని పైడిరాజు కోరారు.

## రంగస్థల కళాకారుడు సన్నికంటి జన్మదిన వేడుకలు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ప్రముఖ రంగస్థలం కళాకారుడు, విశ్రాంత రైల్వే ఉద్యోగస్తులు సన్నికంటి ఆదినారాయణ రావు 82వ జన్మదిన వేడుకలు స్థానిక శారద వాకర్స్ అసోసియేషన్ అధ్వర్యంలో ఆదివారం సాయంత్రం చోడవరం రోడ్డులోనున్న స్థానిక గిరిజన కార్పొరేషన్ అనకాపల్లి డిస్ట్రిబ్యూటర్ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమం వాకర్స్ అధ్యక్ష, కార్యదర్శులు పలకా రాము, పోతల అప్పలనాయుడు, నల్ల జగన్ గారి ఆధ్వర్యంలో జరిగాయి. ఆదినారాయణ కేక్ కట్ చేయించి సభ్యులకు పంచారు. ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పలకా రాము మాట్లాడుతూ 8 పదులు వయసులో కూడా ఆదినారాయణ దుర్యోధన ఏకపాత్ర అభినయం అవలీలగా చేసి ప్రేక్షకుల మన్ననలు పొందుతున్నారన్నారు. అలాగే హాస్య సన్నివేశాలలో తన హావభావాలు తో ప్రేక్షకులను కడుపుబ్బ నవ్వించే కళాకారుడు ఆదినారాయణని అన్నారు. కార్యక్రమంలో జాజుల రమేష్, బోడాల నూకరాజు, ఆళ్ల నూక అప్పారావు, చవితిన కనకారావు, మద్దాల కృష్ణారావు, కోన ఉమా, తదితరులు పాల్గొన్నారు.

## పీఎం జీవన్ జ్యోతి, సురక్ష భీమా యోజన ఆవశ్యకతను తెలపాలి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన, ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన పథకాల ఆవశ్యకతను, ప్రయోజనాలను ప్రజలకు వివరించాలని, వాటిల్లో అధిక మంది చేరేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పీజీఆర్ఎస్ లో భాగంగా వీటిపై మాట్లాడిన కలెక్టర్ 15, అక్టోబర్ 2024 నుంచి 15, జనవరి 2025 వరకు ప్రత్యేక క్యాంపెయిన్ జరుగుతుందని పేర్కొన్నారు. దీనిలో భాగంగా గ్రామ పంచాయతీల పరిధిలోని 18 ఏళ్ల వయసు నిండిన కార్మికులు, యువత, మహిళలు, స్వయం ఉపాధి పొందే కార్మికులను చేర్చాలని అధికారులను ఆదేశించారు. 18-50 ఏళ్ల లోపు వయసు కలిగిన వారు రూ.436 ప్రీమియం చెల్లించటం ద్వారా జీవన్ జ్యోతి భీమా యోజనలో, 18-70 ఏళ్ల వయసు కలిగిన వారు సురక్ష భీమా యోజనలో చేరవచ్చని సూచించారు. వీటిపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని, సంబంధిత విభాగాల అధికారులు భాగస్వామ్యం కావాలని కలెక్టర్ ఆదేశించారు.

## వయోవృద్ధుల పోషణ మరియు సంరక్షణ చట్టం పై ప్రచారం



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): తల్లిదండ్రుల పోషణ భాద్యత వారి పిల్లలదేనని జిల్లాకలెక్టరు విజయ క్రిష్ణన్ తెలిపారు. సోమవారం కలెక్టరు కార్యాలయంలో వయోవృద్ధుల పోషణ మరియు సంరక్షణ చట్టం-2007 ప్రచార పోస్టరును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఈ చట్టం పై అవగాహన కార్యక్రమాలు, ప్రచారం కల్పించాలని అధికారులను ఆదేశించారు. తల్లిదండ్రుల పోషణ బాధ్యత వారి వారి పిల్లలకు లేదా చట్టంలో నిర్వచించబడిన బంధువులకు ఉంటుందన్నారు. ఎవరైనా వయోవృద్ధులు వారి పిల్లలతో వేధింపులు పడుతున్నట్లయినా, వారి పోషణ నిర్లక్ష్యం చేసినా సంబంధిత రెవిన్యూ డివిజనల్ అధికారి వారికి వ్రాతపూర్వకంగా ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఈ చట్టంపై అవగాహన కొరకు గ్రామసచివాలయాలు, బస్టాండులు, హాస్పిటల్స్, పబ్లిక్ ప్లేసులు, రెవిన్యూ, పంచాయతీ రాజ్ కార్యాలయాలలో బోర్డులు ఏర్పాటుచేయాలన్నారు. విభిన్న ప్రతిభావంతులు మరియు వయోవృద్ధులు సంక్షేమశాఖ సహాయ సంచాలకులు జి.బి.వి. జగదీష్ మాట్లాడుతూ రాష్ట్ర సంచాలకులు రవిప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లాలో వయోవృద్ధుల పోషణ మరియు సంరక్షణ చట్టం-2007 పై విస్తృత ప్రచారం, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వయోవృద్ధులు తమ పిల్లలనుండి పోషణ ఖర్చులను పొందే హక్కు ఉంటుందని, పిల్లలకు ఆస్తిని ఇచ్చునపుడు వారి సరిగా చూడకపోతే ఆస్తిని తిరిగి పొందేవిధంగా నిభంధనను జోడించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జాయింటు కలెక్టరు ఎం. జాహ్నవి, జిల్లా రెవిన్యూ అధికారి బి. దయానిధి, ఎస్డిసి సుబ్బలక్ష్మి, హౌసింగు పిడి శ్రీనివాసరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 32 ఫిర్యాదులు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జిల్లా పోలీసు కార్యలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు వచ్చిన 32 ఫిర్యాదులలో ఆస్తి తగాదాలు, కుటుంబ కలహాలు తదితర ఫిర్యాదులు అందాయి. ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ గారు మరియు అదనపు ఎస్పీ నేరుగా ఫిర్యదుదారుల నుండి అర్జీలను స్వీకరించి, ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్., హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎల్.మోహన్ రావు పాల్గొన్నారు.

## అల్పపీడనం పట్ల జిల్లా యంత్రాంగం అప్రమత్తం : కలెక్టరు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అల్పపీడనం పట్ల జిల్లా యంత్రాంగాన్ని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అప్రమత్తం చేశారు. 23వ తేదీ నుండి 26వ తేదీ వరకు లిదానా తుఫానులి కారణంగా భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికల మేరకు జిల్లా యంత్రాంగాన్ని సంసిద్ధం చేశారు. ఈ మేరకు లిజిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్-08924-226599, 222888 ఏర్పాటు చేసారు. అల్పపీడనం, వర్షాలు పట్ల జిల్లా కలెక్టర్ సోమవారం కలెక్టరు కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. అధికారులు, సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. అంగన్వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎం, ఎంఎల్ హెచ్పి, సీహెచ్ డబ్ల్యులతో సహా ఎవరూ ప్రధాన కేంద్రాన్ని విడిచి వెళ్లరాదని ఆమె ఆదేశించారు.అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు సమాచారం అందించాలని సూచించారు. వర్షాలు వలన మంచినీరు కలుషితం అయ్యే అవకాశం ఉందని, మంచినీటి వనరులను, పైపులైనులను తనిఖీ చేయాలని, సంరక్షణకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని, రాకపోకలకు యిబ్బందులు రాకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని, నదులు, వాగులు, వంకలు, చెరువులను ఎవరూ దాటకుండా, దిగకుండా సూచనలు చేయాలని ఆమె తెలిపారు. అటువంటి ప్రదేశాల్లో సూచనల బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. శిథిలావస్థలో ఉన్న భవనాలు, స్లాబ్ లు పడిపోయే అవకాశం ఉన్న భవనాలు, మట్టి ఇళ్లలో ఉన్న వారిని సురక్షిత భవనాల్లోకి మార్చాలని జిల్లా కలెక్టరు ఆదేశించారు. తుఫాను కారణంగా ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలలో ఎటువంటి ప్రమాదాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వాతావరణ శాఖ హెచ్చరికల మేరకు ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని, ఎటువంటి దుర్ఘటనలు సంభవించరాదని జిల్లా కలెక్టరు స్పష్టం చేశారు. అత్యవసర పరిస్థితులకు అవసరమైన మందులు సిద్ధం చేసుకోవాలని ఆరోగ్యశాఖ అధికారులను అదేశించారు. ఈ సమావేశంలో జాయింటు కలెక్టరు ఎం.జాహ్నవి, జిల్లా రెవిన్యూ అధికారి బి.దయానిధి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతలు గురించి మాట్లాడే అర్హత జగన్మోహన్ రెడ్డికి ఉందా



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జగన్ మోహన్రెడ్డి ఆంధ్రప్రదేశ్ లో శాంతి భద్రతలు లోపించాయని, రాష్టంలో హత్యలు నేరాలు-ఘోరాలు, జరుగుచున్నా కూటమి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపణలు చేసిన జగన్ ఐదు సంవత్సరాలలో తమ పాలనలో రూల్ ఆఫ్ లా పాటించడం లేదని హైకోర్టు బోన్ లో డీజీపీ నిలబడి రూలర్ ఆఫ్ లా నిబంధనలను చదివించిన విషయం మర్చిపోయి రాష్ట్రంలో క్రైమ్ గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని అది ఏనాడో కోల్పోయవని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు విరుచుకుపడ్డారు. సొంత చిన్నాన్నను చంపేసినా పట్టించు కోని, పచ్చి నెత్తురు తాగే రాక్షసుడువని నీ పాలనలో వేల మంది చనిపోయిన ఏనాడు ఒక్క మాట ఖండించలేదని, కనీసం ఒక సమీక్ష కూడా చేయని నువ్వు లా అండ్ ఆర్డర్ గురించి మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించడం కాదా అని జగన్ ను వెంకటరావు ప్రశ్నించారు. ఐదేళ్లు పాటు గంజాయి డ్రగ్స్ అవినీతి వ్యాపారాలు చేసి రోజుకో ఉన్మాధిని తయారుచేసి ప్రజలపై వదిలి హత్యలు, మానభంగాలు, అత్యాయత్నాలు, రౌడీలు గుండాలు దోపిడీదారులను తయారు చేసింది నువ్వు కదా అని వెంకటరావు ప్రశ్నించారు. వైసీపీ పాలనలో 2027 మంది మహిళలు దారుణ హత్యకు గురయ్యారని, 30 వేల మంది మహిళలు అదృశ్యమయ్యారని, కోనసీమ జిల్లాలో 12 ఏళ్ల బాలిక పైన ఐదుగురు సాముహిక అత్యాచారానికి పాల్పడ్డారని, శ్రీకాకుళం జిల్లాలో 8 ఏళ్ల బాలికపై అత్యాచారం, విజయవాడలో మీ తాడేపల్లి ప్యాలెస్ సమీపంలో సీతానగరంలో యువతి పై హత్యాచారం జరిగితే కనీసం మానవత్వం చూపలేదని నీకు శాంతి భద్రతల గురించి మాట్లాడే అర్హత లేదని వెంకటరావు మండిపడ్డారు. అనకాపల్లి జిల్లా నోబెల్ టీచర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు కాంద్రేగుల సత్యనారాయణ మాట్లాడుతూ జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో ఎస్సీలు192 మంది, ఎస్టీలు 58 మంది హత్యకు గురయ్యారని, మైనార్టీలపై దాడులకు పాల్పడ్డారని, అబ్దుల్ సలాం కుటుంబ సభ్యుల ఘటన కంటే ఘోరమైన చర్య రాష్ట్రంలో మరొకటి ఉందా అని, వైసిపి నేత కూతురు కంటే చదువులో ముందంజలో ఉందని పలమనేరులో బాగా చదివే మీస్కా అనే పదో తరగతి విద్యార్థినిని వేధించడంతో తుదకు ఆత్మహత్య చేసుకుందని ఇవి నీ కళ్ళకు కనపడలేదా జగన్ అని సత్యనారాయణ ప్రశ్నించారు. దశ దిశ లేని దిశా చట్టాన్ని తీసుకొచ్చి కేంద్రం చేత అమోదించుకోలేని అసమర్ధుడైన నీవు, ఆడబిడ్డలపై హత్యాచారం చేస్తే దిశా చట్టం ప్రకారం ఉరిశిక్ష వేస్తామని చెప్పిన జగన్ రెడ్డి ఒక్కరికైనా ఉరిశిక్ష వేశారా? ఎందుకు ఈ అబద్ధపు బ్రతుకు బ్రతుకుతున్నావని వెంకటరావు సత్యనారాయణ ధ్వజమెత్తారు. ఇకనైనా నీ అబద్ధాలు కట్టిపెట్టి విజయవాడ వరద బాధితులకు చెల్లిస్తామని చెప్పిన కోటి రూపాయలు తక్షణం చెల్లించాలని వెంకటరావు సత్యనారాయణ డిమాండ్ చేశారు.

## భాద్యత

మనం నమ్మిన బ్రహ్మ సృష్టి మానవ పుట్టుక, ఎవరికి జన్మని ఇవ్వాలని ఎంపిక చేసుకునే అవకాశం తల్లిదండ్రులకు లేదు, ఊహ వచ్చే వరకు ఎవరికి జన్మించినది ఎవరికీ తెలియదు. కన్న తల్లితండ్రులు భాద్యతగా పెంచుతారు. పిల్లలు కూడా భాద్యతగా ప్రవర్తించి, విద్య, వృత్తి, వివాహ విషయం లో, తల్లిదండ్రులకు జవాబుదారీతనం గా ఉండటం పిల్లల బాధ్యత. తల్లితండ్రుల బాగోగులు చూసే భాద్యత పిల్లలది. తల్లిదండ్రులు ఇచ్చిన ఆస్తి, అమ్మకుండా తర్వాత తరానికి ఇవ్వడం కూడా మరో భాద్యత. వంశపారంపర్యంగా సాగేలా చూడటం పెద్ద బాద్యత. వంశ గౌవరవం కాపాడటం అందరి భాద్యత.

ప్రతీ కుటుంబం భాద్యత అని భావించాలి.

హక్కు అనే మాట మరిచి పోవాలి.

## ప్రపంచ పోలియో దినోత్సవ అవగాహన: టీకా ద్వారా నివారించగల వ్యాధిపై పోరాటానికిఅందరూ ఏకం కావాల్సి వుంది



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): భారతదేశంలోని మేఘాలయలో ఇటీవల బయట పడిన పోలియో కేసు నేపథ్యంలో, ఈ ప్రపంచ పోలియో దినోత్సవం సందర్భంగా, పోలియోమైలిటిస్ వల్ల కలిగే నిరంతర ముప్పును గుర్తించడం చాలాఅవసరం. పోలియో, ఒక తీవ్రమైన వైరల్ అంటువ్యాధి. ప్రధానంగా ఐదేళ్లలోపు పిల్లలను ప్రభావితం చేస్తుంది, ఇది కోలుకోలేని పక్షవాతం మరియు కొన్ని సందర్భాల్లో మరణానికిదారితీస్తుంది. దశాబ్దాలుగా పురోగతి ఉన్నప్పటికీ, ఈ వ్యాధి ప్రపంచ ఆరోగ్యానికి ముప్పుగా మాత్రం మిగిలిపోయింది, ముఖ్యంగా పోలియో రహిత భారతదేశం వంటి దేశాలలో ఇది మరలారాకుండా నివారించడానికిఅప్రమత్తంగా ఉండాలి.

డాక్టర్ పిసతీష్ కుమార్, పిడియాట్రిషియన్ , నియోనాటాలజిస్ట్ - సత్య చైల్డ్ క్లినిక్, వైజాగ్ వారు మాట్లాడుతూ "పోలియో ఒకప్పటి వ్యాధిగా అనిపించినప్పటికీ, నేటి ఇంటర్‌కనెక్టడ్ ప్రపంచంలో ముప్పు మాత్రం ఎక్కువన్నదివాస్తవం. ఇన్‌యాక్టివేటెడ్ పోలియో వ్యాక్సిన్ మన పిల్లలను దాని వినాశకరమైన ప్రభావాల నుండి రక్షించడానికి మనం కలిగి ఉన్నఅత్యంత ప్రభావవంతమైన సాధనంగా నిలిచింది" అని అన్నారు.

## జీవీఎంసీలో సీనియర్ సహాయకులకు సూపరింటెండెంట్లు గా పదోన్నతి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ లో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు సీనియర్ సహాయకులైన పి.ఎన్.ఎస్ ప్రసన్న, వై.యల్లమ్ నాయుడు లకు పర్యవేక్షకులుగా (సూపరింటెండెంట్లు) పదోన్నతిని కల్పిస్తూ జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ సోమవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో పదోన్నతి ఉత్తర్వులను అందించి వారిని అభినందించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పదోన్నతి ఉద్యోగులకు మరింత బాధ్యతను గుర్తు చేస్తుందని, ఆ దిశగా విశాఖ నగర అభివృద్ధి కొరకు జీవీఎంసీ నుండి ప్రజలకు సేవలు అందించడంలో విధుల నిర్వహణలో ప్రత్యేక శ్రద్ధ కనబరిచి సృజనాత్మకంగా విధులు నిర్వహించాలని పదోన్నతి పొందిన పర్యవేక్షకులకు కమిషనర్ సూచించారు.

ఈ కార్యక్రమం లో అదనపు కమీషనరు డి.వి. రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా వినతులు పరిష్కార వేదికకు 180 వినతులు



విజయనగరం: ప్రజా ఫిర్యాదుల విబాగానికి వచ్చిన వినతులకు నాణ్యమైన, ఖచ్చితమైన సమాధానాలు ఇవ్వాలని, రీ ఓపెన్ చేసే పరిస్థితి లేకుండా చూడాలని జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్ తెలిపారు. వినతులు వచ్చిన రోజే అధికారులు ఓపెన్ చేయాలని, ఎక్కువగా రెవిన్యూ కు చెందిన వినతులే వస్తున్నాయని, తహసిల్దార్లు ఈ విషయం లో జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు.

సోమవారం ప్రజా వినతులు పరిష్కార వేదిక లో భాగంగా సంయుక్త కలెక్టర్ సేతు మాధవన్, జిల్లా రెవెన్యూ అధికారి ఎస్.డి. అనిత ప్రజలనుంచి వినతులు స్వీకరించారు. మొత్తం 180 అర్జీలు అందగా, భూ సమస్యలకు సంభందించి రెవిన్యూ శాఖకు అత్యధికంగా 122, వినతులు అందాయి. పింఛన్లు మంజూరు చేయాలని తదితర అంశాలపై డిఆర్డిఏకు 17 వినతులు అందాయి. మున్సిపాలిటీకి 5 , పంచాయితీ శాఖకు 12, విద్యా శాఖకు 4 అందగా, వైద్య శాఖకు 6 అందాయి. మిగిలినవి ఇతర శాఖలకు చెందినవి.

## నేడు ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ జిల్లాకు రాక

విజయనగరం: గుర్ల గ్రామంలో కలుషిత జలాల కారణంగా డయేరియా ప్రబలి పలువురి మృతికి కారణమైన ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ప్రత్యేక విచారణ అధికారి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ మంగళవారం జిల్లాలో పర్యటించనున్నారు. ఉదయం 10 గంటలకు జిల్లా కేంద్రంలో అధికారులతో సమావేశమై ఈ ఘటనకు కారణాలను తెలుసుకుంటారు. అనంతరం గుర్ల బయలుదేరి వెళ్లి అక్కడ స్థానికులతో మాట్లాడి క్షేత్రస్థాయి పరిస్థితులను తెలుసుకుంటారు. అనంతరం ఈ ఘటనపై ప్రభుత్వానికి నివేదిక సమర్పించనున్నారు.

# ప్రజా ఫిర్యాదులను వెంటనే పరిష్కరించండి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన ప్రజా ఫిర్యాదులను ప్రత్యేక శ్రద్ధతో వెంటనే పరిష్కరించాలని జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో జీవీఎంసీ కి సంబంధించిన ప్రజా ఫిర్యాదులు, కోర్టు కేసులు, ఆడిట్ అభ్యంతరాలు, ఈ -ఆఫీస్ అమలు తదితర అంశాలపై జీవీఎంసీ విభాగాధిపతులు, స్టేట్ ఆడిట్ రీజినల్ డైరెక్టర్ సీతారామారావు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జోనల్ కమిషనర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ, ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడం, సంక్షేమ పథకాలు, సేవలు అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత నిస్తుందని, ప్రజా సమస్యల పరిష్కార దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రతి సోమవారం నిర్వహిస్తుందన్నారు. జీవీఎంసీ పరిధిలో ప్రజలకు కల్పించవలసిన మౌలిక సదుపాయాలు, సంక్షేమ పథకాలు, తదితర అంశాలపై ప్రజల నుండి ప్రజా సమస్య పరిష్కార వేదిక కార్యక్రమంలో వస్తున్న ఫిర్యాదులు, వినతులకు ప్రాధాన్యతనిస్తూ ప్రత్యేక శ్రద్ధతో నిర్ణీత సమయంలో పరిష్కరించాలన్నారు. ముఖ్యంగా పారిశుధ్యం, వీధి దీపాల సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని, అన్ని వినతులు, ఫిర్యాదులపై నిర్లక్ష్యం, అశ్రద్ధ వహిస్తే చర్యలు తప్పవని విభాగాధిపతులను, జోనల్ కమిషనర్లను కమిషనరు ఆదేశించారు.

జీవీఎంసీకి సంబంధించిన కోర్టు కేసులు , రిట్ పిటిషన్లపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి, కేసులు తీవ్రతను తగ్గించుటకు కావలసిన విషయంపై దృష్టి సారించి నిర్ణీత సమయంలో సంబంధిత కేసులను వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. జీవీఎంసీలో వివిధ విభాగాలకు సంబంధించి ఆడిటర్ అభ్యంతరాలు, అడ్వాన్సులు తిరిగి చెల్లింపులు తదితర అంశాలపై స్టేట్ ఆడిట్ విభాగం వారి అభ్యంతరాలకు నిర్ణీత సమయంలో నిర్లక్ష్యం వహించకుండా సమాచారాన్ని అందించి సమస్యలను పరిష్కరించాలన్నారు. జివిఎంసి అన్ని విభాగాలలో కార్యకలాపాలను, ఉత్తర ప్రత్యుత్తరాలను శత శాతం ఈ-ఆఫీస్ వ్యవస్థ ద్వారానే జరపాలని కమిషనర్ విభాగాధిపతులను ఆదేశించారు.

ఈ సమావేశంలో ప్రధాన ఇంజనీర్ శివ ప్రసాదరాజు, అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి, వ్యయ పరిశీలకులు సి.వాసుదేవ రెడ్డి, ఫైనాన్సు అడ్వైజర్ మల్లికాంబ, పర్యవేక్షక ఇంజనీర్లు రామ్మోహన్రావు, గోవిందరావు, సంపత్ కుమార్, శాంసన్ రాజు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, డిడిహెచ్ ఎం.దామోదర్ రావు, సహాయ వ్యయ పరిశీలకులు ఆదినారాయణ, డిప్యూటీ కమిషనర్ రెవెన్యూ శ్రీనివాస్, డిసిపి రామలింగేశ్వర రెడ్డి, యుసిడి- పి.ఓ.డి లక్ష్మి, డిపిఓ లు ఎంవిడి పణిరామ్, చంద్రిక తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ హితంగా దివ్వెల పండుగ నిర్వహిద్దాం




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** పర్యావరణ హితంగా దివ్వెల పండుగ నిర్వహిద్దాం అని గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం పిలుపునిచ్చారు. సోమవారం మధ్యాహ్నం శివాజీ పాలెం జివిఎంసి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎకో వైజాగ్ ను విజయవంతం చేద్దామని అన్నారు. కాలుష్య నియంత్రణకు ప్రతి ఒక్కరూ కృషి చెయ్యాలన్నారు. పశు, పక్ష్యాదులకూ, వృద్ధులకూ, పిల్లలకూ హాని కలగకుండా సాంప్రదాయ బద్ధంగా దివ్వెల పండుగ నిర్వహిస్తామన్నారు. ఒకే రోజు లక్షలాదిమంది బాణాసంచా కాల్చితే కలిగే నష్టాలు వర్ణనాతీతం అన్నారు.

ఉపాధ్యాయని డాక్టర్ మురహరరావు ఉమా గాంధీ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ పర్యావరణ హితంగా జీవించాలని కోరారు. ప్రతీ విద్యార్థి తమ కుటుంబం లోని అందరికీ అవగాహన కల్పించాలన్నారు. బాణాసంచా మోతలతో నగరానికి నష్టం కలుగుతుందని ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి అని కోరారు. ప్రతీ మనిషి తమకు ఏడాది పొడవునా అవసరమైన ప్రాణవాయువు కోసం మొక్కలు నాటి పెంచాలి అని వివరించారు.

ఈ కార్యక్రమంలో ఆంధ్రా యూనివర్సిటీ సోషల్ వర్క్ విద్యార్థినులు బి ఉషారాణి, బి తేజస్విని, ఆడమ్, బి చైతన్య సరస్వతి తదితరులు పాల్గొని మాట్లాడారు.

# ఘనంగా ప్రారంభమైన కాశ్మీరీ యువ సమ్మేళనం




**విజయవాడ, (పీఐబీ):** ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం నందు భారత ప్రభుత్వము, కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడా మంత్రిత్వ శాఖ, నెహ్రూ యువ కేంద్ర, గుంటూరు ఆధ్వర్యంలో ఆదివారం నుంచి 6 రోజుల పాటు నందు జరుగు నాలుగవ కాశ్మీర్ యూత్ ఎక్స్ఛేంజ్ కార్యక్రమం లో డా. వేణుగోపాలరెడ్డి సెమినార్ హాల్ లో ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమం లో కాశ్మీర్ లోని 6 జిల్లాలైన పుల్వామా, బుడ్గామ్, శ్రీనగర్, కుప్వారా, బారాముల్లా మరియు అనంతనాగ్ నుంచి మొత్తం 132 మంది యువతి యువకులు హాజరైయ్యారు. ఈ సందరంభముగా నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సంచాలకులు అంశుమాన్ ప్రసాద్ దాస్ మాట్లాడుతూ దేశ వ్యాప్తముగా ఎన్నిక చేయబడిన నెహ్రూ యువకేంద్రాలలో గత మూడు సంవత్సరాలుగా కాశ్మీరీ యువ సమ్మేళనం కార్యక్రమం నెహ్రూ యువ కేంద్ర సంఘటన్, కాశ్మీర్ యువకులలో జాతీయ ఐక్యత మరియు సమగ్రతను పెంపొందించే లక్ష్యంతో నిర్వహిస్తున్నదని అలాగే కాశ్మీరీ యువతకు ఇక్కడ సంస్కృతి,సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, ఆహారపు అలవాట్లు సహా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు గురించి యువ సమ్మేళనంలో వివరిస్తారని అన్నారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కే గంగాధరావు మాట్లాడుతూ మన దేశం లో యువత ఎక్కువగా ఉన్నారని, జాతీయ ఐక్యత, సమగ్రత, శాంతి ప్రతిపాదకులుగా యువతి యువకులు వ్యవహరించేలా అవగాహన కల్పించడం అలాగే దేశంలోని సాంస్కృతిక, పారిశ్రామిక, చారిత్రక, పర్యాటక విద్యాపరమైన ప్రముఖ ప్రదేశాలను సందర్శించేందుకు అవకాశం యువ సమ్మేళనం వలన కలుగుతుంది అని అన్నారు. గుంటూరు నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువ అధికారి కిరణ్మయి దేవిరెడ్డి మాట్లాడుతూ వివిధ అంశాలపై కార్యశాలలు అలాగే రెండు రోజుల క్షేత్ర స్థాయి సందర్శనలతో కార్యక్రమం జరగనుంది అని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయటానికి ప్రతి శాఖనుంచి సహకారంతో నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ నుంచి ప్రొఫెసర్ కె రత్న షీలా మణి, రెక్టర్, ప్రొఫెసర్ జి సింహ చలం, రిజిస్ట్రార్, ప్రొఫెసర్ దివ్యతేజో మూర్తి, కోఆర్డినేటర్, ఎన్ ఎస్ ఎస్, ప్రొఫెసర్ ఆర్ వి ఎస్ ఎస్ ఎన్ రవి కుమార్, డి ఆర్ డి ఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ టి వి విజయ లక్ష్మి, నెహ్రూ యువ కేంద్ర వైజాగ్ జిల్లా యువ అధికారి జి మహేశ్వరరావు గౌరవ అతిధులగ హాజరై ప్రసంగించగా, కామన్ మాన్ సురేష్ గుప్త ప్లాస్టిక్ వినియోగంపై నియంత్రణ గురించి వివరించారు. ఈ సందర్భంగా సి బి సి, డి ఆర్ డి ఏ, మెప్మా డిపార్ట్మెంట్ తరుపున స్టాల్స్ ఏర్పాటు చేస్సారు. కార్యక్రమం లో కాశ్మీరీ యువత సాంస్కృతిక ప్రదర్శనతో సందడి చేశారు.

# రుషికొండ బిల్డింగ్ లో రాష్ట్ర మ్యూజియం ఏర్పాటు చేయాలి

**అమరావతి, (విశాఖ సమాచారమ్):** అమరావతి లో ఒక ప్రభుత్వ కార్యక్రమం లో దక్షిణాది రాష్ట్రాల జనాభా గూర్చి మాట్లాడుతూ ఆంధ్రులు తమ జనాభా సంఖ్యను పెంచుకోవాలని చెప్పటం ఒక దార్శినికునికి వున్న ముందు చూపును సూచిస్తుందని యుపిఎస్సి మాజీ సభ్యులు ఆచార్య కె యస్ .చలం తెలిపారు . ఈమేరకు ఆయన ముఖ్యమంత్రి వర్యులు చంద్రబాబునాయుడు కి లేఖ రాశారు.

ఒక ఆర్థికశాస్త్ర ఆచార్యునిగా, పరిశోధకుని గా ఈ విషయమై ఎప్పుడో నేను రాశాను అన్నారు. కేంద్ర ప్రభుత్వం ముఖ్యం గా ఫైనాన్స్ కమిషన్ కేటాయింపుల్లో మనం జనాభా ప్రాతిపదికన నష్ట పోతాం అని మీరు గ్రహించి చర్యలు తీసుకోవటం మాకు ఆనందం కలుగ జేసింది. యిదే సందర్భం లో మన తెలుగు జాతి చరిత్ర సంస్కృతిపై కూడా మీరు దృష్టి పెట్టగలరని భావిస్తూ ఈ క్రింది విషయం మీ అవగాహన కొరకు యిస్తున్నాము.

తెలుగు జాతి చరిత్రలో విశాఖపట్నం కు ముఖ్యంగా నాటి త్రికలింగలో భాగ మయిన మద్రాసు రాష్ట్ర ములోని విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలు (గంజాం) తెలుగువారి కి గొప్ప ఆభరణాలు. ఈప్రాంత చరిత్రలో క్రీ. పూ. బౌద్ధ, జైన మతాలు అమరావతి కంటే ముందునుండి వున్నాయి. ముఖ్యంగా విశాఖలోని బావికొండ, తోట్ల కొండ, పావురాళ్ళ కొండ తో బాటు పవిత్రమయిన ఋషి కొండ వుంది. ఋషి కొండ ను ఉత్తరాంధ్ర ప్రజలు ముఖ్యం గా విశాఖవాసులు చాలా భక్తి గౌరవాలతో చూస్తారు. బహుశా అక్కడ బౌద్ధ, జైన ఋషుల కు అది ఆలవాలమై వుంటుంది అందుకే మాకు సెంటిమెంట్ . దానిని మీరు గౌరవిస్తారని ఆశిస్తున్నాము. గతం లో అక్కడ టూరిజమ్ వారి బిల్డింగ్ లను మార్చి నూతన కట్టడాలు వచ్చాయి. వాటిని ప్రజల పరము చేసి తెలుగు జాతి గొప్పతనాన్ని యినుమడించే లాగా, మీ ప్రభుత్వం ను ప్రజలు గుర్తించే విధం గా చేయాలని మా విన్నపం.

అందుకు గాను ఆ కట్టడాలను మన రాష్ట్ర మ్యూజియం గా వినియోగించాలని కోరుతున్నాము.

విశాఖలో వున్న ప్రస్తుత చిన్న మ్యూజియం నేవీ కి చెందినది. మనకు రాష్ట్ర మ్యూజియం లేదు. రాష్ట్రం విడిపోయిన తరువాత మనకు రావలసిన శిల్ప, కళా ఖండాలు, విశాఖ లో దొరికిన బుద్ధుని అవశేషాలు (ఇప్పటికీ హైదరాబాద్ లో వున్నవి) యిక్కడకు తీసుకు రావలసి వుంది. ఈ వివరాలతో ఒక పరిశోధకుని వ్యాసం జతచేస్తున్నాను. యిది అంతర్జాతీయం గా జపాన్, వియెట్నం, చైనా థాయిలాండ్, శ్రీలంక వంటి దేశాలకు దర్శనీయ స్థలం అవుతుంది. యిప్పుడు పాట్నాలో వున్న బుద్ధుని అవశేషాలు దర్శించటానికి వెళుతున్న పర్యాటకులు విశాఖ వస్తారు. మ్యూజియం కు సరిపడా గదులు అక్కడ వున్నాయి. నిజానికి యిది ఈస్ట్ కోస్ట్ లేక తూర్పు తీర మ్యూజియం గా కూడా ప్రకటించి కేంద్రప్రభుత్వం దీనికి నిధులు యిచ్చేలా చేయ వచ్చు. మన తెలుగు ప్రజలే గతంలో తూర్పు తీరం అంతా వుండేవారు . యిప్పుడు కూడా పూరీ నుండి రామేశ్వరం వరకు మత్స్య కారులు తెలుగు మాట్లాడతారు. ఆ విధం గా తెలుగుదేశం తెలుగు జాతికి ఒక మ్యూజియం ఏర్పాటు చేసి నట్లు అవుతుంది. మిగతా గదులు వుంటే అంతర్ జాతీయ సెమినార్లు, పరిశోధకులకు కావలసిన సౌకర్యాలు కల్పించి దానిని ప్రభుత్వ-ప్రజల ఒక ఉన్నత స్థాయి సంస్థ గా రూపొందించాలని విజ్ఞప్తి చేస్తున్నామని సిఎం కి రాసిన లేఖలో పేర్కొన్నారు.

# అమరులైన పోలీసుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకెళ్లాలి











**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణలో సోమవారం పోలీసుల అమరవీరుల సంస్మరణ దినం అత్యంత ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ విజయ కృష్ణన్ మాట్లాడుతూ విధి నిర్వహణలో శాంతి భద్రతలు పరిరక్షణ కొరకు అమరులైన పోలీసుల త్యాగాలు మరువలేనివని, ప్రతీ ఒక్కరూ వారిని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. పోలీసు కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తపరుస్తూ, పోలీసు కుటుంబాలకు ఎటువంటి సమస్యలు ఉన్నా తక్షణమే పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. జిల్లా అదనపు ఎస్పీ ఎల్.మోహన్ రావు మాట్లాడుతూ అక్టోబర్ 21, 1959న చైనాతో మన సరిహద్దును రక్షించే క్రమంలో ప్రాణాలర్పించిన 10 మంది సిఆర్పిఎఫ్ జవాన్ల త్యాగాలను స్మరించుకుంటూ, వారి సేవలను కొనియాడుతూ పోలీసు అమరవీరుల సంస్మరణదినంస్మృత్యార్థంజరుపుకుంటున్నమన్నారు.ఈ ఏడాది దేశ వ్యాప్తంగా 216 మంది, మన రాష్ట్ర%శి% లో ఇద్దరు పోలీసు సిబ్బంది విధి నిర్వహణలో తమ ప్రాణాలను అర్పించారు అన్నారు.పోలీసు అమరవీరుల వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు ఓపెన్ హౌస్, వ్యాసరచన పోటీలు, రక్తధాన శిబిరాలు నిర్వహించి పోలీస్ అమరుల త్యాగాలను, సేవలను తెలియజేస్తామన్నారు.పోలీసు సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యుల సంక్షేమానికి పలు చర్యలు చేపట్టడం జరిగింది అని తెలిపారు.

అమరులైన పోలీసుల త్యాగాలు మరువలేనివని, పోలీసు కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయం ప్రాంగణంలో పోలీసు అమరవీరుల స్మృతి స్థూపం వద్ద స్మృతి పరేడ్ నిర్వహించి, గౌరవ వందనం చేసి, పుష్ప గుచ్చాలు ఉంచి ఘనంగా నివాళులర్పించారు. ఈ రోజు అనగా అక్టోబర్ 21 నుండి 31 రాష్ట్రీయ ఏక్తా దివాస్ వరకు పోలీసు అమర వీరుల త్యాగాలు గుర్తు చేసుకుంటూ ప్రజల్లోనికి వివిధ కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.అమరులైన పోలీసు కుటుంబ సభ్యుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. సిపిఐ మావోయిస్టులతో అనునిత్యం పోరాడి ప్రజలకోసం తమ ప్రాణాలను ఫణంగా పెట్టి ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లాలో వీరమరణం పొందిన 27 మంది పోలీసులకు (1983 నుండి 2024 సంవత్సరం మధ్య చనిపోయిన), దేశ వ్యాప్తంగా ఈ సంవత్సర కాలంలో 216 మంది మరియు మన రాష్ట్రంలో ఇద్దరు అమరులైన పోలీసుల పేర్లు జిల్లా ఏ.ఆర్ డీఎస్పీ పి.నాగేశ్వరరావు చదవగా, ఈ కార్యక్రమానికి హాజరైన అధికారులు పోలీసు అమరుల స్మృతి స్తూపానికి శ్రద్ధాంజలి ఘటించారు.ముఖ్య అతిథి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా 13 మంది అమరవీరుల ఒక్కొక్క కుటుంబానికి రూ:10,000/- నగదు చెక్కులను అందజేశారు.

ఈ కార్యక్రమములో అనకాపల్లి సబ్ డివిజన్ ఇంచార్జ్ డీఎస్పీ బి. అప్పారావు, పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ కె.వి. సత్యనారాయణ, పరిపాలనాధికారి ఎ.రామ్ కుమార్, ఇన్స్పెక్టర్లు బాల సూర్యారావు, లక్ష్మి, వినోద్ బాబు, రమేష్, మన్మధరావు, సతీష్, నరసింహమూర్తి, సంజీవరావు మరియు ఇతర జిల్లా అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.

# రాష్ట్ర ఉప ముఖ్యమంత్రికి విశాఖలో ఘన స్వాగతం

## పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికిన ప్రజా ప్రతినిధులు, అధికారులు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ కి విశాఖపట్నంలో ప్రజా ప్రతినిధులు, అధికారుల నుంచి ఘన స్వాగతం లభించింది. విజయనగరం జిల్లా గుర్ల మండలంలో పర్యటన సందర్భంగా సోమవారం ఉదయం వాయు మార్గం ద్వారా విశాఖపట్నం అంతర్జాతీయ విమానాశ్రయానికి ఆయన చేరుకున్నారు. ఈక్రమంలో స్థానిక ఎంపీ శ్రీ భరత్, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, పోలీస్ కమిషనర్ సంఖబ్రత బాగ్చీ, జీవీఎంసీ కమిషనర్ పి. సంపత్ కుమార్లు ఉప ముఖ్యమంత్రిని కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి రోడ్డు మార్గం ద్వారా గుర్ల పయనమయ్యారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839, 9160190123
Hyderabad (Sai Ganesh) : Cell : 9030841841, Kakinada (K.B. Ramarao): Cell: 9949413661, Parawada (satyanarayana): Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Bheemili (D.V.Chalapathi Rao) : Cell: 9849603258, Office (Raghunath) : 7013785256. Arilova (D.Venkatesh) : 73825 85777. Maddilapalem (G.Raamakrishna) : 99084 24231, Yelamanchili (P.S.N. Murthy) : 83095 38789 Anakapalli (M.Krishna Rao) : 63023 75539
Paderu (P.Ravi Kumar) : 94908 12271 Chintapalli (Srinivas) : 94923 40861 Chodavaram (BVR Murthy) : 81431 22188

గమనిక : ఇక్కడ ఇవ్వబడిన పేర్లు కలిగిన వారిని మాత్రమే విశాఖ సమాచారమ్ దినపత్రికకు విలేఖరులుగా గుర్తించవలెను. ఇక్కడ పేరు లేకుండా ఎవరైనా విశాఖ సమాచారమ్ ప్రతినిధిగా చెబితే నమ్మవద్దు.